# ప్రజాపక్షం
## జిల్లా అనుబంధం

హన్మకొండ, వరంగల్, జనగాం, మహబూబాబాద్, భూపాలపల్లి, ములుగు
మెదక్, సంగారెడ్డి, సిద్దిపేట

సోమవారం | 25 ఆగస్టు, 2025 | పేజీలు : 08


## పేదప్రజల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం



వివరాలు మెయిన్‌లో...

# క్రమేపీ గోదావరి తగ్గుముఖం

**ప్రజాపక్షం/కాళేశ్వరం:**జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన కాళేశ్వరం వద్ద గత కొద్ది రోజుల క్రితం పరవళ్ళు తొక్కిన ఉగ్ర గోదావరి క్రమేపీ తగ్గుముఖం పట్టింది. అల్పపీడనం ప్రభావంతో దంచి కొట్టిన భారీ వర్షాలకు ఎగువ ప్రాంతాల నుండి భారీగా వరద ఉధృతి పెరిగి గత బుధవారం వరకు కాళేశ్వరం త్రివేణి సంగమం తీరం వద్ద గోదావరి మొదటి ప్రమాద హెచ్చరిక స్థాయిని దాటి 12.830 మీటర్ల నీటిమట్టం ఎత్తుకు చేరుకొని 10.43 లక్షల క్యూసెక్కుల వరద నీటితో ఉధృత రూపం దాల్చిన గోదావరి వర్షాలు తగ్గుముఖం పట్టి తెరిపివ్వడంతో వరద ఉధృతి క్రమేపీ తగ్గుముఖం పట్టి ప్రవహిస్తోంది. కాళేశ్వరం పుష్కర ఘాట్ గోదావరి తీరం వద్ద ఆదివారం వరద ఉధృతి తగ్గి 4.40 లక్షల క్యూసెక్కుల వద్ద వరద ప్రవాహం కొనసాగుతోంది.



## సౌరశక్తి వినియోగంలో రాష్ట్రాన్ని అగ్రగామిగా నిలపడమే ప్రభుత్వ ధ్యేయం



### జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్

**ప్రజాపక్షం/జనగామ:**సౌరశక్తి వినియోగంలో రాష్ట్రాన్ని అగ్రగామిగా నిలబెట్టడమే ప్రభుత్వ ధ్యేయమని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. గ్రామ పంచాయితి భవనాల నుండి, ప్రభుత్వ భవనాలు, పాఠశాలలు, జూనియర్, డిగ్రీ కళాశాలలు, కలెక్టరేట్ వరకు అన్ని ప్రభుత్వ కార్యాలయాలలో సౌర విద్యుత్ ప్లాంట్లను ఏర్పాటుచేసి పెద్ద ఎత్తున సౌర విద్యుత్ ఉత్పత్తి చేసే దిశగా ప్రభుత్వం కార్యచరణ రూపొందిస్తున్నట్లు తెలిపారు.వీటి ఏర్పాటుకు అధికారులు సోమవారం వరకు నివేధికలను ఇవ్వనున్నారన్నారు. దీని ద్వారా నెలకు రూ.18లక్షల కరెంటు బిల్లు ఆదా అవుతుందన్నారు.కేంద్ర ప్రభుత్వం ద్వారా పీఎం సూర్య ఘర్ ముఫ్త్ బిజిలీ యోజన్ పథకం కింద గృహాలలో రూఫ్ టాప్ సోటార్ ప్లాంట్ ప్రాజెక్టు కోసం సబ్సిడీ ఇస్తుందని, జిల్లాలో ఇప్పటి వరకు 230 మంది దరఖాస్తు చేసుకున్నారన్నారు.

## రెసిడెన్షియల్ ఉపాధ్యాయుడుపై
# కేసు నమోదు

ఎంఇఒ ఇచ్చిన ఫిర్యాదు మేరకు భూపాలపల్లి పోలీస్ స్టేషన్లో క్రిమినల్ కేసు

ప్రత్యేక అధికారికి, రాజేందర్‌కు మధ్య విభేదమే కారణం

జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ

**ప్రజాపక్షం/భూపాలపల్లి :**భూపాలపల్లి అర్బన్ రెసిడెన్షియల్ పాఠశాలలో సైన్స్ టీచర్ పెండ్యాల రాజేందర్‌పై క్రిమినల్ కేసు నమోదు చేసినట్లు జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. భూపాలపల్లి అర్బన్ రెసిడెన్షియల్ పాఠశాలలో జరిగిన సంఘటనపై సైన్స్ టీచర్ పెండ్యాల రాజేందర్‌పై భూపాలపల్లి మండల విద్యాధికారి అజ్మీరా దేవ నాయక్ భూపాలపల్లి పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారన్నారు. అర్బన్ రెసిడెన్షియల్ స్కూల్ భూపాలపల్లి సైన్స్ టీచర్ పెండ్యాల రాజేందర్, ప్రత్యేక అధికారితో విభేదాల కారణంగా విద్యార్థులను లక్ష్యంగా చేసుకొని హానికర చర్యలకు పాల్పడినట్లు ఆయన తన ఫిర్యాదులో పేర్కొన్నట్లు తెలిపారు. ఫిర్యాదులోని వివరాల ప్రకారం, ప్రస్తుత ప్రత్యేక అధికారి వెంకట నర్సయ్యపై వ్యక్తిగత విభేదాల కారణంగా సైన్స్ టీచర్ రాజేందర్, పాఠశాల ప్రతిష్ఠను దెబ్బతీసే విధంగా కుట్ర పన్నినట్లు ఆరోపణలు ఉన్నాయని తెలిపారు. ఆ కుట్రలో భాగంగా, 21న అర్ధరాత్రి సమయంలో తాగునీటి ట్యాంక్ లో హానికరమైన పురుగుమందు కలిపినట్లు విద్యార్థులు గమనించి తెలిపారని అన్నారు. దీని వల్ల 11 మంది విద్యార్థులు అనారోగ్యానికి గురై ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రి, భూపాలపల్లిలో చికిత్స పొందుతున్నారన్నారు. ఈ ఘటనపై తక్షణమే స్పందించిన జిల్లా విద్యా అధికారులు, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. పోలీసులు ఫిర్యాదు స్వీకరించి కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారని తెలిపారు. రాజేందర్ పై భూపాల పల్లి పోలీస్ స్టేషన్లో సిఐ నరేష్ కుమార్ Cr no.467/2025 u/s 109 బిఎన్ ఎస్ అటెంప్ట్ టు మర్డర్ కేసు నమోదు చేసినట్లు ఆయన స్పష్టం చేశారు.



## విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని అందించాలి



వివరాలు మెయిన్‌లో...

# కోళ్ల ఫారం షెడ్‌లను ప్రారంభించిన డిఆర్‌డిఒ

**ప్రజాపక్షం / వేలేరు :** వేలేరు మండకేంద్రానికి చెందిన కూరపాటి శ్రీనివాస్‌కు రూ,3 లక్షలు,సూత్రపు రమేష్‌కు రూ,3క్షలు 2025 సంవత్సరం ఉపాధిహామీ పథకంలో బాగంగా ఇరువురికి రూ,6 లక్షల విలువైన కోళ్ల ఫారం షెడ్‌లు మంజూరుకాగా షెడ్‌ల నిర్మాణం పూర్తవ్వడంతో ఆదివారం ఉపాధిహామీ పనుల జాతర కార్యక్రమంలోబాగంగా హనుమకొండ జిల్లా డిఆర్‌డిఒ మేను శ్రీనివాస్ హాజరై ప్రారంబించారు.ఈసంధర్భగా వారుమాట్లాడుతూ రాష్ట్రప్రభుత్వం రైతు సంక్షేమం కోసం ప్రవేషపెట్టిన ఉపాధిమీ పథకంలో కోళ్ల ఫారం షెడ్‌లు మంజూరవ్వగా సకాలంలో ఆహ్లాదకరమైన వాతవరణంలో నిర్మాణం పూర్తి చేయడం చాలా సంతోషకరంగా ఉందనిఅన్నారు.కార్యక్రమంలో ఎంపిడిఒ లక్ష్మీ ప్రసన్న,ఎంపిఒ భాస్కర్, ఎపిఒ విజయ,టిఎ కరుణాకర్,పంచాయితీ కార్యదర్శి రవికుమార్,కారోబార్ సిహెచ్ సిద్దేశ్వర కళ్యాణ్ ,లబ్దిదారులు పాల్గొనారు.

# బిఆర్ఎస్ కార్యకర్తలకు తోడు,నీడగా ఉంటా

## పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి

**ప్రజాపక్షం/ఆత్మకూరు :** ఆత్మకూరు మండలంలో పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి కార్యకర్తల కుటుంబాలను ఆదివారం రోజున సందర్శించారు.. ఇటీవల నీరుకుల్లా గ్రామానికి చెందిన బి ఆర్ ఎస్ కార్యకర్త కాకాని శ్రీధర్ యాక్సిడెంట్ కు గురై తీవ్ర గాయాలతో బ్రతికి బయటపడ్డాడు. కాకానిని మాజీ ఎమ్మెల్యే ధర్మారెడ్డి కలుసుకొని ఆరోగ్య సమస్యలు కుటుంబ సమస్యలను తెలుసుకున్నాడు. తర్వాత కామారం గ్రామంలో ఇటీవలే మృతిచెందిన ఎలగొండ సూరమ్మ,లక్కాకుల కమలమ్మ కుటుంబాలను చల్లా ధర్మారెడ్డి పరామర్శించారు.ఈ సందర్భంగా మృతుల చిత్రపటాలకు పూలమాల వేసి నివాళులు అర్పించారు. ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.అదేవిధంగా ప్రమాదవశాత్తు గాయపడిన బి ఆర్ఎస్ నాయకులు లక్కర్సు కిరణ్ ని మాజీ ఎమ్మెల్యే పరమర్శించారు.ఈ కార్యక్రమంలో మండల బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు,యూత్ నాయకులు పాల్గొన్నారు..

# గౌడ పరపతి సంఘం కార్యవర్గం ఎన్నిక



**ప్రజాపక్షం/హసన్ పర్తి :** గౌడ పరపతి సంఘం హనుమకొండ 12 వసంతాలు పూర్తిచేసుకుని 13వ వసంతంలో అడుగుపెడుతున్న సందర్భంలో కార్యవర్గ సమావేశం ఎర్రగట్టు గుట్ట ఫంక్షన్ హాల్లో ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో సొసైటీ అధ్యక్షులుగా కొయ్యడి గుంశావళి గౌడ్, ప్రధాన కార్యదర్శిగా గడీల వెంకన్న గౌడ్, కోశాధికారిగా శాఖమూరి రాములు గౌడ్, ఉప కోశాధికారిగా తాళ్లపెల్లి రాకేష్ గౌడ్ ఎన్నిక కావడం జరిగింది. ఈ ఎన్నికలు డాక్టర్ కట్టగాని రవీందర్ గౌడ్, తాళ్లపెల్లి చంద్రమౌళి గౌడ్ ల ఆధ్వర్యంలో జరిగాయి. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సంఘం బలోపేతానికి కృషి చేస్తామని అన్నారు. ఈ సందర్భంగా ప్రమాణ స్వీకారం చేశారు. ఈ కార్యక్రమంలో గౌడ పరపతి సంఘ సభ్యులు పాల్గొన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికల్లో బహుజనులు సత్తా చాటాలి



**ప్రజాపక్షం / నర్సంపేట:** దక్షిణ భారత తొలి బహుజన వీరుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ పోరాట స్ఫూర్తితో బహుజనులు స్థానిక సంస్థల ఎన్నికల్లో తమ సత్తా చాటాలని పాపన్న విగ్రహ కమిటీ అధ్యక్షులు సొల్తి సారయ్య గౌడ్, ప్రధాన కార్యదర్శి అనంతుల రమేష్ గౌడ్ లు అన్నారు. నర్సంపేట పట్టణంలో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహం కమిటీ అధ్యర్యంలో సర్వాయి పాపన్న గౌడ్ 375 వ జయంతి కార్యక్రమం ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్షత్రియ వంశస్తులే రాజులు కావాల్సిన తరుణంలో ఒక సామాన్యుడు, గీత కార్మిక కుటుంబానికి చెందిన సర్వాయి పాపన్న గౌడ్ 33 కోటలను జయించిన వీరుడన్నారు. ఎలాంటి అవకాశాలు లేని పాపన్న గౌడ్ గోల్కొండ కోటకు రాజైనప్పుడు ఆర్థికంగా, రాజకీయంగా అవకాశాలున్న నేటి తరుణంలో రాబోయే స్థానిక ఎన్నికల్లో గౌడ కులస్తులు ఇతర బీసీ కులాలతో ఏకమై అధిక స్థానాలు సాధించాలన్నారు. ఈ కార్యక్రమంలో పాపన్న గౌడ్ విగ్రహం కమిటీ కోశాధికారి ఊడ్గుల శ్రీనివాస్ గౌడ్, నాయకులు గండి లింగయ్య గౌడ్, మాచర్ల ఐలుమల్లు గౌడ్, నాగేల్లి వెంకటనారాయణ గౌడ్, కోల వెంకటేశ్వర్లు గౌడ్, ఆరెల్లి శ్రీనివాస్ గౌడ్, గోపగాని వెంకట్ గౌడ్, శీలం వీరన్న గౌడ్, గోడిశాల సదానందం గౌడ్, మద్దెల సాంబయ్య గౌడ్, మంచిక రాజు గౌడ్, పంజాల వెంకట్ గౌడ్, కొండి రాము గౌడ్, గంధసిరి సాంబరాజు గౌడ్, సొల్తి సాయికుమార్ గౌడ్, కల్లెపు వెంకట్ నారాయణ గౌడ్, గోడిశాల మల్లయ్య గౌడ్, గంప రాజేశ్వర్ గౌడ్, దూపటి కుమార్ గౌడ్, కారుపోతుల విజయ్ కుమార్ గౌడ్, తాళ్లపెల్లి చంద్రమౌళి గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికలలో ఇచ్చిన హామీలను తక్షణమే అమలు చేయాలి



**ప్రజాపక్షం/నర్సంపేట :** ఎన్నికలలో ఇచ్చిన హామీలను తక్షణమే అమలు చేయాలని తెలంగాణ జాగృతి యువజన రాష్ట్ర అధ్యక్షులు కంచర్ల శివారెడ్డి అన్నారు. తెలంగాణ జాగృతి వ్యవస్థాపక అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత ఆదేశాల మేరకు తెలంగాణ జాగృతి యువజన విభాగం రాష్ట్ర కార్యవర్గం జిల్లాల పర్యటన భాగంగా ఆదివారం తెలంగాణ జాగృతి విద్యార్థి విభాగం వరంగల్ జిల్లా అధ్యక్షులు తడిగొప్పుల మల్లేష్ ఆధ్వర్యంలో నర్సంపేటలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం చేపట్టడానికై వారు ఇచ్చిన ఆరు గ్యారెంటీ ల విషయం , వారు ఇచ్చినఅనేక హామీల అమలు కోసం యువతలో చైతన్యాన్ని తీసుకొచ్చేందుకు జిల్లాల పర్యటన చేపట్టడం జరుగుతందన్నారు. తాము అధికారంలోకి వస్తే నిరుద్యోగ భృతి రూ.4వేలు,ఆడపిల్లలకు స్కూటీలు, 18 సంవత్సరాల నిండిన ప్రతి ఆడపిల్లకి రూ.2500, యూత్ కమిషన్ ఏర్పాటు చేసి రూ.10 లక్షల రూపాయలు ఎలాంటి వడ్డీ లేని రుణాలను ఇచ్చేటువంటి పథకాలు, యువ వికాసంలో రూ.5లక్షల వరకు రుణాలు ఇచ్చే పథకం ఇలా చెప్పుకుంటూ పోతే వారు ఇచ్చిన 420 హామీలలో ఏ ఒక్క హామీ నెరవేర్చకపోగా కాలయాపన చేస్తూ, రైతులకు కూడా సరైన సమయంలో యూరియాను సరఫరా చేయడంలో విఫలమైందన్నారు. ప్రభుత్వంపై తెలంగాణ జాగృతి యువజన సమాఖ్య నిరంతర పోరాటం చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు అల్వాల జితేందర్ ప్రజాపతి, నునావత్ రవి రాథోడ్, జాగృతి నర్సంపేట నియోజకవర్గ అధ్యక్షులు ప్రవీణ్ కుమార్, నియోజకవర్గ నాయకులు , తదితరులు పాల్గొనడం జరిగింది.

# మట్టితో చేసిన ప్రతిమలు పూజిద్దాం

## పర్యావరణ వేత్త డాక్టర్ రతన్ సింగ్ ఠాకుర్




**ప్రజాపక్షం/వరంగల్ టౌన్ :** ఏవివి జూనియర్ కళాశాల ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారులు కోడిమాల శ్రీనివాసరావు ఆధ్వర్యంలో మట్టి ప్రతిమ్మలను పూజిద్దాం. పర్యావరణహిత ప్రేమికులనవుదాం అనే పర్యావరణ పరిరక్షణ ర్యాలీని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ప్రముఖ పర్యావరణ వేత్త డాక్టర్ రతన్ సింగ్ ఠాకూర్ విచ్చేసి విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ ప్రతి ఒక్కరు వినాయక చవితిని భక్తిశ్రద్ధలతో మట్టి వినాయకులను పూజించి పర్యావరణ పరిరక్షణలో భాగస్వాములు కావాలని, వినాయకుడు అంటేనే ప్రకృతి కావున మట్టి వినాయకుల, రసాయన రహిత రంగులను వాడి తద్వారా జల కాలుష్యాన్ని నివారించాలని ప్రజలకు పిలుపునిచ్చారు. అలాగే కొడిమాల శ్రీనివాసరావు మాట్లాడుతూ ఏవీవి కళాశాల ఎన్ఎస్ఎస్ గత 20 సంవత్సరాలుగా పర్యావరణ పరిరక్షణ తదితర అంశాలపై అవగాహన కల్పిస్తున్నామని, ప్రజలలో మార్పు వస్తుందని మట్టి వినాయకుల తయారీ చాలా పెరుగుతుందని, ఇది ప్రస్తుతం 25 శాతం ఉన్నదని, రానున్న రోజుల్లో 40 శాతం కావాలని చేస్తున్న ప్రయత్నంలో భాగంగానే విద్యార్థులచే మట్టి వినాయకులను తయారుచేసి ర్యాలీ నిర్వహించడం జరిగిందన్నారుఅనంతరం శ్రీనివాసరావు తయారుచేసిన ఔషధ మొక్కల విలువల కు సంబంధించిన గోడిపత్రికను ఆవిష్కరించడం జరిగిం ది. ఈ కార్యక్రమంలో రిటైర్ అధ్యాపకుడు సర్వేశం, సీ నియర్ ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు ,తదితరులు పాల్గొన్నా రు.

# స్థానిక సంస్థల ఎన్నికలలో కాంగ్రెస్ జెండా ఎగరేయాలి

**ప్రజాపక్షం/కొడకండ్ల:** స్థానిక సంస్థల ఎన్నికలలో కాంగ్రెస్ జెండా ఎగరేయాలని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు రాపాక సత్యనారాయణ, మండల అధ్యక్షులు ధరావత్ సురేష్ నాయక్ అన్నారు. పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి, టీపీసీసీ ఉపాధ్యక్షురాలు ఝాన్సిరాజేందర్‌రెడ్డి ఆదేశానుసారం స్థానిక సీతారామ గార్డెన్లో గ్రామ పార్టీ అధ్యక్షులు మసురం రవీందర్ అధ్యక్షతన ఏర్పాటుచేసిన పట్టణ ముఖ్య కార్యకర్తల సన్నాహక సమావేశంలో వారు పాల్గొని మాట్లాడుతూ మండలంలోని అన్ని గ్రామ పంచాయితీలు, ఎంపీటీసీ, జెడ్పీటీసీ స్థానాలను కాంగ్రెస్ పార్టీ గెలుచుకునేలా కృషి చేయాలన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలలోకి తీసుకెళ్లి ఎన్నికలలో కాంగ్రెస్ సత్తా చూపించాలన్నారు. ఇన్‌చార్జి మంగళపెల్లి రామచంద్రయ్య, జిల్లా కార్యదర్శి ధర్మారపు బిక్షపతి, నియోజకవర్గ యూత్ అధ్యక్షులు రాజేష్ నాయక్, మాజీ సర్పంచ్ మధుసూధన్, నాయకులు,పాలకుర్తి దేవస్థానం డైరక్టర్ రాజు,సోషల్ మీడియా కో ఆర్డినేర్ మనోహర్, సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

# నర్సంపేట సబ్ జైలర్ సస్పెన్షన్

**ప్రజాపక్షం/ నర్సంపేట :** విధుల్లో ఆలసత్వం వహించినందుకు నర్సంపేట సబ్ జైలర్‌ను జైళ్ల శాఖ డిజి సౌమ్యమిశ్ర సస్పెండ్ చేసినట్లు జిల్లా జైళ్ల అధికారి వెంకటేశ్వర్లు తెలిపారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ నర్సంపేట పట్టణంలోని సబ్ జైల్‌లో ఇటీవల పెండ్యాల సుచరిత అనే రిమాండ్ ఖైదీ ఆరోగ్యం బాగలేకపోవడంతో ఆస్పత్రికి సరైన సమయానికి తీసుకెళ్లకుండా నిర్లక్ష్యం వహించందని, దీంతో రిమాండ్ ఖైదీ మృతిచెందడంతో నర్సంపేట సబ్ జైలర్ లక్ష్మీ శృతిని సస్పెండ్ చేస్తూ జైళ్ల శాఖ డిజి సస్పెండ్ చేస్తూ ఉత్వర్లు జారీ చేశారు. నర్సంపేట సబ్ జైలర్‌గా వరంగల్ సబ్‌జైలర్‌స్రవంతికి ఇన్‌చార్జీ బాధ్యతలు అప్పగించారు.

# ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను నేరవేర్చాలి




**ప్రజాపక్షం / నర్సంపేట :** ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ నందగిరి రజినీకాంత్, అన్నారు. ఆదివారం నర్సంపేట పట్టణంలోని హెడ్ పోస్ట్ ఆఫీస్ ద్వారా రాహుల్ గాంధీ కి లేఖలు ఫోస్టు చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ గత అసెంబ్లీ ఎన్నికలలో ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని, గత 20 నెలల నుండి రాష్ట్ర ముఖ్యమంత్రి తెలిపినప్పటికి ఉద్యమకారులను పట్టించుకోవడం లేదని, దీంతో రాహుల్ గాంధీకి లేఖలు రాయడం జరిగిదన్నారు. ఈ కార్యక్రమంలో వరంగల్ జిల్లా ఆర్ఎంపీల ఫోరం అధ్యక్షుడు జలగం రమేష్, వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి కౌడగాని రాజీరు, వరంగల్ జిల్లా ఉపాధ్యక్షుడు మల్లాడి వీరారెడ్డి నర్సంపేట పట్టణ అధ్యక్షుడు మాదాసి శ్రీనివాస్, మండల అధ్యక్షుడు గురజాల మురళీధర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి బండి కొమురయ్య, నెక్కొండ మండల అధ్యక్షులు కొత్త సంపత్ రెడ్డి, ఖానాపూర్ మండల అధ్యక్షుడు వీరమల్ల రాములు తదితరులు పాల్గొన్నారు.

# బాయర్ కంపెనీ నూతన ఉత్పాదన బికోటా ఆవిష్కరణ

**ప్రజాపక్షం/నర్సంపేట:** నర్సంపేట పట్టణంలోని రెడ్డి ఫంక్షన్ హాల్ ఆవరణలో బాయర్ కంపెనీ ఆధ్వర్యంలో నూతన ఉత్పాదన బికోటాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కంపెనీ ప్రతినిధులు మాట్లాడుతూ బికోటా గుళికల మందును వరి పొలంలో నాటు వేసిన 1525 రోజుల మధ్యలో వాడుకోవాలని, దీని వాడకంతో వరి పంటలోని మోగి పురుగు , ఉల్లికోడు (రాగి గొట్టం) నుండి సమర్థవంతంగా రక్షించుకోవచ్చన్నారు. ఫలితంగా పంటలో అధిక పిలకలు పెరిగి, పచ్చగా వృద్ధి చెంది, రైతులకు ఎక్కువ దిగుబడి అందిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల నుండి 800 మందికి పైగా రైతులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో బాయర్ కంపెనీ ప్రతినిధులు,డిస్ట్రిబ్యూటర్, నర్సంపేట డీలర్లు పాల్గొన్నారు.

# సిసి కెమెరాల ఏర్పాటులో దాతల సహకారం మరువలేనిది

**ప్రజాపక్షం/రాయపర్తి:**సిసి కెమెరాల ఏర్పాటులో దాతల సహకారం మరువలేనిదని ఎస్సై ముత్యం రాజేందర్ అన్నారు. ఆదివారం మండలంలోని మైలారం గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో గ్రామస్థులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నేరాల నియంత్రణ, ప్రజల భద్రత, గ్రామంలో శాంతియుత వాతావరణం నెలకొల్పడానికి సిసి కెమెరాలు ఎంతో ఉపయోగపడుతాయన్నారు. ఒకే సిసి వంద మంది పోలీసులతో సమానం అన్నారు. సిసికెమెరాలు గ్రామంలో దోపిడీ, దొంగతనాలు, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా కాపలా ఉంటాయన్నారు. సిసి కెమెరాల ఏర్పాటుతో నేరాలు తగ్గుతాయని, అసాంఘీక కార్యకలాపాలు నియంత్రించబడతాయన్నారు. సిసి కెమెరాల పరిరక్షణకు ప్రత్యేక నిధిని ఏర్పాటుచేసి వాటి బాధ్యతను గ్రామస్థులకు అప్పగించినట్లు తెలిపారు. గ్రామంలో కెమెరాల ఏర్పాటుకు దాతలు రూ. 2 లక్షలు అందించగా వారిని ఎస్సై రాజేందర్ అభినందించారు

## నేడు జనహిత పాదయాత్ర



**ప్రజాపక్షం/హసన్‌పర్తి:** ఏఐసిసి ఇన్‌చార్జి మీ నాక్షి నటరాజన్, టిపిసిసిఅధ్యక్షుడు మహేష్‌కుమార్‌గౌడ్ నేతృత్వంలో వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు ఆధ్వర్యంలో జనహిత పాదయాత్ర నేడు సాయంత్రం వర్ధన్నపేట మండలం ఇల్లంద మార్కెట్ నుంచి వర్ధన్నపేట టౌన్ అంబేద్కర్ సెంటర్ వరకు అనంతరం కార్నర్ మీటింగ్ ఏర్పాటుచేయడం జరుగుతుందన్నారు. కావున ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, అనుబంధ సంఘాల నాయకులు పెద్ద ఎత్తున హాజరై విజయవంతం చేయాలని వరంగల్ మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్, జిల్లా కాంగ్రెస్ నాయకుడు వీసం సురేందర్ రెడ్డి తెలిపారు.

## ఎర్రబెల్లి ప్రదీప్ రావుని సన్మానించిన ప్రముఖులు



**ప్రజాపక్షం/ఖిలా వరంగల్ :** వరంగల్ నగరంలోని ఓ సిటీ క్యాంపు కార్యాలయంలో వరంగల్ అర్బన్ కోఆపరేటివ్ బ్యాంక్ చైర్మన్ గా 6 వసారి ఎన్నికలలో అత్యధిక మెజారిటీతో గెలుపొందిన ఎర్రబెల్లి ప్రదీప్ రావును పలువురు ప్రముఖులు, నాయకులు, వ్యాపారవేత్తలు కలిసి వారిని సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ శాసనసభ్యులు బిజెపి ఎస్సీ మోర్చా అధ్యక్షుడు , సీనియర్ నాయకులు ఎర్ర అశోక్ రెడ్డి, వంగాల సమ్మిరెడ్డి, కామగోని శ్రీనివాస్ తదితర ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయుడిని అరెస్టు చేసిన పోలీసులు




**ప్రజాపక్షం/భూపాలపల్లి :** భూపాలపల్లి అర్బన్ రెసిడెన్షియల్ స్కూల్ లో త్రాగునీటిలో విషద్రావణం కలపబడిన ఘటనపై భూపాలపల్లి మండల విద్యాధికారి అజ్మీరా దేవానాయక్ ఇచ్చిన పిటిషన్ ఆధారంగా కేసు నమోదు చేసి దర్యాప్తు నిర్వహిస్తున్నట్లు భూపాలపల్లి డిఎస్పి సంపత్ రావు తెలిపారు. దర్యాప్తు ప్రక్రియలో నిందితుడిగా గుర్తించబడిన సైన్స్ టీచర్ పెంద్యాల రాజేందర్ ను ఆదివారం అదుపులోకి తీసుకొని విచారణ జరిపి అరెస్ట్ చేసినట్లు డి.ఎస్.పి సంపత్ రావు తెలిపారు.ఈ సందర్భంగా డి.ఎస్.పి మాట్లాడుతూ, విద్యార్థుల ప్రాణాలకు ముప్పు కలిగించే ఈ తరహా దారుణ చర్యలకు పాల్పడిన వారిపై ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్ష ఉండదని, కఠిన చర్యలు తప్పవని స్పష్టం చేశారు. కేసులో ఇతరుల ప్రమేయం ఉన్న అవకాశాన్ని కూడా పరిశీలిస్తున్నామని, దర్యాప్తు పూర్తి స్థాయిలో కొనసాగుతోందని సంపత్ రావు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీఐ నరేష్ కుమార్, ఎస్సై మచ్చ సాంబమూర్తి పాల్గొన్నారు.

## రెడ్డి సామాజిక వర్గ సంక్షేమానికి ప్రభుత్వం కృషి

### పాలకుర్తి ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి

**ప్రజాపక్షం/తొర్రూరు :** రెడ్డి సామాజిక వర్గ సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం ఎంతో కృషి చేస్తుందని పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్వినిరెడ్డి అన్నారు. రెడ్డి సంక్షేమ పరివార్ సేవా సొసైటీ ఆధ్వర్యంలో ఆదివారం మండలంలోని రెడ్డి గార్డెన్‌లో సొసైటీ 13వ వార్షికోత్సవాన్ని ఘనంగా నిర్వహించగా ముఖ్య అతిథులుగా పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి, టీపీసీసీ ఉపాధ్యక్షురాలు హనుమాండ్ల ఝాన్సీరెడ్డిలు హాజరయ్యారు. 13మంది వితంతువులకు కుట్టు మిషన్లు పంపిణీ చేయడంతో పాటు 33మంది పేద రెడ్డి విద్యార్థులకు ఒకొక్కరికి రూ.2వేల చొప్పున మొత్తం రూ.66వేలు ప్రోత్సాహకంగా అందజేశారు. రైతులకు టార్పాలిన్‌లు అందజేశారు. ఆర్‌ఎస్‌పిఎస్‌టి అధ్యక్షుడు ముద్దం విక్రంరెడ్డి అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి మాట్లాడుతూ రెడ్డి సామాజిక వర్గం గొప్ప త్యాగ నిరతిగలదన్నారు. అనేక పోరాటాల్లో రెడ్డిలు ముందు వరుసలో నిలిచిపోరాడారని అన్నారు. వ్యవసాయం రంగం సుసంపన్నం కావడానికి రెడ్డిల శ్రమ ఉందన్నారు. సిరుల పంటలు పండిస్తున్న సామాజిక వర్గ రైతుల కృషి ప్రశంసనీయమన్నారు. ప్రజా ప్రభుత్వం పేదల ప్రజల సంక్షేమానికి అనేక పథకాలు అమలు చేస్తుందన్నారు. సీఎం సహకారంతో పాలకుర్తి నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తున్నామని తెలిపారు. తొర్రూరులో రెడ్డిల కోసం ప్రత్యేక ఫంక్షన్ హాల్ నిర్మాణానికి కృషి చేస్తానని తెలిపారు. టీపీసీసీ ఉపాధ్యక్షురాలు హనుమాండ్ల ఝాన్సీరెడ్డి మాట్లాడుతూ రెడ్డి సంక్షేమ పరివార్ సొసైటీ ఆధ్వర్యంలో రైతులు, వితంతువులు, పేద విద్యార్థులకు చేయూతనివ్వడం ప్రశంసనీయమన్నారు. సొసైటీ ప్రధాన కార్యదర్శి ఈదులకంటి సత్యనారాయణరెడ్డి, కోశాధికారి వెన్నం రవీందర్‌రెడ్డి, గౌరవ అధ్యక్షులు ,సహాయ కార్యదర్శులు , సహాయ కోశాధికారులు ,డైరెక్టర్లు కందాడి అచ్చిరెడ్డి, సూరం ఉపేందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కలగానే మిగిలిన ఎస్‌సి కమ్యూనిటీ భవనం నిర్మాణం

### టిడిపి కన్నాయిగూడెం మండల ఇన్‌చార్జి చిలువేరు అన్నమయ్య



**ప్రజాపక్షం/కన్నాయిగూడెం :** మండల కేంద్రంలో నిర్మాణం దశలో ఉన్న ఎస్సీ కమ్యూనిటీ హాల్ భవనంను కన్నాయిగూడెం మండలం తెలుగునాడు యువత ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ కన్నాయిగూడెం మండల ఇంచార్జి చిలివేరు అన్నమయ్య సందర్శించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ఎస్సీ కమ్యూనిటీ హాల్ భవనం గత నాలుగు సంవత్సరాల క్రితం టిఆర్ఎస్ ప్రభుత్వం 25, లక్షల రూపాయలు వ్యయంతో నిధులు విడుదల చేస్తామని చెప్పి నమ్మబలికి సదర్ కాంట్రాక్ట్ కు నిర్మాణం పనులు అప్పచెప్పాగా నిర్మాణం దశనుండి స్లాబ్ లెవల్ వరకు వచ్చింది. కాగ ఇంతలో అప్పటి రాష్ట్ర ప్రభుత్వం బిల్లులు చెలించక నిర్మాణం దశలోనే ఉందని మండల కేంద్ర ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారన్నారు. నేటికీ తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి 19,నెలలు గడుస్తున్నా ఎస్సి కమ్యూనిటీ హాల్ భవనం నిర్మాణం విషయంలో రాష్ట్ర ప్రభుత్వం జాప్యం చేస్తుందన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం సంబందిత అధికారులు స్పందించి నిధులు విడుదల చేసి నిర్మాణం పనులు పూర్తి చేసి మండల కేంద్ర ప్రజలకు న్యాయం చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి కార్యకర్తలు తెలుగునాడు యువత తదితరులు పాల్గొన్నారు.

## విదేశీ పత్తి దిగుమతులపై కేంద్ర ప్రభుత్వం సుంకాలు విధించాలి

### ఎంసిపిఐ తెలంగాణ రాష్ట్ర కమిటీ డిమాండ్

**ప్రజాపక్షం/ఖిలా వరంగల్ :** వరంగల్ నగరంలో వెంకట్రామ జంక్షన్ లోని ఎంసిపిఐ కార్యాలయంలో రాష్ట్ర నాయకులు సింగతి సాంబయ్య అధ్యక్షతన ఈ రోజున ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న చందర్ రావు మాట్లాడుతూ ఆగస్టు 15న ఎర్రకోటపై జెండావిష్కరించిన అనంతరం ప్రధాని మోడీ ప్రసంగిస్తూ రైతుల రక్షణ కోసం అడ్డుగోడగా నిలుస్తానని హామీ ఇచ్చినారు అది 72 గంటలు గడవకముందే విదేశీ పత్తి దిగుమతులపై భారత ప్రభుత్వం విధించిన 11 పన్ను ఈనెల 20వ తేదీ నుండి సెప్టెంబర్ 30వ తేదీ వరకు ఎత్తివేస్తున్నట్లు భారత ఆర్థిక శాఖ ప్రకటించి అమెరికా అధ్యక్షుడు ట్రంప్ నీ సంతృప్తి పరిచినారు .భారత ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయం వల్ల ఈ 40 రోజులలో దేశంలోని బడా వ్యాపారులు వారికి కావలసినంత పత్తిని దిగుమతి చేసుకుంటారు ఆ తర్వాత మన మార్కెట్లలోకి వచ్చే మన రైతుల పత్తి పంటను కొనే పెద్ద వ్యాపారుల సంఖ్య తగ్గిపోయి చిన్న వ్యాపారులు నాణ్యత పేరుతో పత్తి ధరలు పూర్తిగా తగ్గించి కొనుగోలు చేయడం వలన ముఖ్యంగా తెలంగాణ మహారాష్ట్ర గుజరాత్ పంజాబ్ ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రాలలోని రైతులు తీవ్రంగా నష్టపోయే ప్రమాదం ఉందని చందర్ రావు ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పుడు మన ప్రభుత్వం పత్తిపై 11 సుంకాన్ని ఎత్తేయడంతో ఆస్ట్రేలియా రెండు వందల యాభై ఎనిమిది మిలియన్ డాలర్లు అమెరికా 234 మిలియన్ డాలర్లు బ్రెజిల్ 181 మిలియన్ డాలర్లు ఈజిప్ట్ 116 .3 మిలియన్ డాలర్ల విలువ కలిగిన పత్తిని ఇండియాలో దిగుమతి చేసే అవకాశం ఉన్నట్లు ప్రపంచ వాణిజ్య పరిశోధన సంస్థ అభిప్రాయపడ్డట్లు సుమారు పదివేల కోట్ల విలువ చేసే విదేశీ పత్తి గనుక మన దేశీయ మార్కెట్ ను ముంచెత్తితే మన పత్తి రైతుల పరిస్థితి అగమ్య గోచరంగా మారుతుంది అని అన్నారు. ఎంసిపిఐ రాష్ట్ర నాయకులు పభాకర్, సదయ్య తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ కార్యకర్త మున్నిసా బేగంకు ఆర్థిక సాయం



**ప్రజాపక్షం/గూడూరు;** కాంగ్రెస్ కార్యకర్త షేక్ మహమ్మద్ అలీ భార్య మున్ని సా బేగం అనారోగ్యంతో బాధపడుతుండగా ఆమె చికిత్స నిమిత్తం కి ఆర్థిక సాయం రూ 10 వేలు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు బుడిగే సతీష్ గౌడ్ పూనం యాకయ్య భూపతి శ్రీనువాస్ బత్తుల రామన్న పబ్బోజు యాకాచారి జున్నూరి వెంకన్న బోల్లి సారయ్య ధోనికల రమేష్ గద్దం హరికృష్ణ గోపగని రవి కలిసి అందజేశారు.ఈసందర్భంగా బుడిగే సతీష్ మాట్లాడుతూ కాంగ్రెస్ కార్యకర్తలు ఆపదలో ఉన్న వారిని ఆదుకోవడానికి కాంగ్రెస్ పార్టీ ముందుంటుందని వారు అన్నారు. కులాలు మతాలు రాజకీయాలకు అతీతంగా అన్ని వర్గాల ప్రజలకు న్యాయం చేయడమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యమని ఆయన పేర్కొన్నారు.ఈకార్యక్రమంలో గ్రామ పార్టీ నాయకులు పెద్దలు పాల్గొన్నారు.

## యోగా ఎంపికలో పాల్గొన్న క్రీడాకారులు



**ప్రజాపక్షం/మహబూబాబాద్:** జడ్పీహెచ్ఎస్ గర్ల్స్ మహబూబాబాద్ పాఠశాల ఆవరణలో జిల్లా స్థాయి యోగా ఎంపికలు నిర్వహించారు. ఇట్టి పోటీలకు అధ్యక్షులుగా డిఇఎం ఆయుష్ డిపార్ట్మెంట్ డిస్ట్రిక్ట్ ఆఫీసర్ శ్రవణ్ , కంకర బోర్డ్ హైస్కూల్ హెచ్ఎం బి కోటియా మాస్టర్ అథ్లెటిక్స్ జిల్లా కార్యదర్శి టి పద్మావతి హాజరై గెలుపొందిన విద్యార్థులకు మెడల్స్ ప్రధానం చేశారు. ఈ సందర్భంగా యోగ అధ్యక్షులు తోనం పుష్పలీల మరియు కార్యదర్శి గుజ్జునూర్ నరేష్ మాట్లాడుతూ జిల్లా స్థాయిలో జరిగిన ఈ యోగ పోటీల్లో ఎంపికైనక్రీడాకారులు రాష్ట్ర స్థాయిలో పాల్గొంటారని తెలిపారు. యోగా అసోసియేషన్ జాయింట్ సెక్రటరీ రాజకుమారి, పీడి నిర్మల, పీడి భారతి ,వసంత, పావని, వీరభద్రం, దేశబోయిన రవి, ఎగ్జిక్యూటివ్ మెంబర్, హాజరయ్యారు. ఇక్కడ గెలుపొందిన విద్యార్థులు ఐదో తారీకు నుండి సెప్టెంబర్ 5వ తారీఖు నుండి 7వ తారీకు వరకు నిర్మల్ జిల్లాలో జరుగే రాష్ట్ర స్థాయి పోటీలకు పాల్గొంటారనిచ, 48 మంది యోగాక్రీడాకారులు రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైనట్లు సెక్రటరి పుష్పలీల తెలిపారు.

## రిటైర్డ్ ఉద్యోగిని సన్మానించిన సంఘ సభ్యులు

**ప్రజాపక్షం/ఖిలా వరంగల్ :** వరంగల్ డిపిఆర్ఓ ప్రభుత్వ శాఖలో అంకితభావంతో గత 40 సంవత్సరాలుగా పని చేసిన బైరపాక శోభన్ బాబు తేదీ 31/7/2025న పదవి విరమణ పొందినారు. కావున వారికి దేవుని ఆశీర్వాదములతో బిటేల్ బాప్టిస్ట్ చర్చ్ సంఘం నందు ఫెలిస్టేషన్ పొందా. కావున వారికి సంఘం తరపున సన్మానించి వారు ఎల్లవేళలా ఆయురారోగ్యాలతో ఉండాలని సంఘ సభ్యులు కోరారు.

## స్థానిక సమస్యలపై బిజెపి పోరుబాట



**ప్రజాపక్షం/తొర్రూరు :** గ్రామాలు, పట్టణాల్లో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించేందుకుబిజెపిరాష్ట్ర శాఖ పిలుపు మేరకు ఈ పాలకుర్తి నియోజకవర్గ వ్యాప్తంగా పోరుబాట కార్యక్రమాన్ని చేపట్టడం జరుగుతుందని బిజెపిపాలకుర్తి నియోజకవర్గ కన్వీనర్ పూసాల శ్రీమాన్ అన్నారు. స్థానిక సమస్యలను లేవనెత్తుతూ బిజెపిరాష్ట్ర శాఖ పిలుపు మేరకు ఈ నెల 25, 26 తేదీల్లో పాలకుర్తి నియోజకవర్గ వ్యాప్తంగా పోరుబాటకు శ్రీకారం చుట్టిన నేపథ్యంలో ఈ ఆందోళన, నిరసన కార్యక్రమాలు విజయవంతం చేయడం కోసం తొర్రూరు పట్టణ కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో అర్బన్ అధ్యక్షుడు పైండ్ల రాజేశ్ అధ్యక్షతన సన్నాహక సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా బిజెపిపాలకుర్తి నియోజకవర్గ కన్వీనర్ పూసాల శ్రీమాన్ మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికలు జరగనున్న తరుణంలో గ్రామాలు, పట్టణాల్లో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించి ప్రభుత్వానికి ఏకరువు పెడుతూ వివిధ రూపాల్లో నిరసన కార్యక్రమాలు చేపడుతూ ప్రజలతో మమేకమై ప్రజా సమస్యలు పరిష్కారం కోసం బిజెపిపోరాటం చేస్తుందన్నారు. ఈ నెల 25న నియోజకవర్గంలోని కొడకండ్ల, దేవరుప్పుల, 26న తొర్రూరు, పాలకుర్తి, పెద్దవంగర, రాయపర్తి మండలాల్లో నిరసన ప్రదర్శనలు చేపట్టి సమస్యలు తహశీల్దార్లకు వినతి పత్రం అందజేసి ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమాలకు ఇన్‌చార్జీలుగా తొర్రూరుకు లేగ రాంమోహన్ రెడ్డి, కొడకండ్లకు రంగు రాములు, రాయపర్తికి పల్లె కుమార్, పాలకుర్తికి బి.నవీన్‌రెడ్డి, దేవరుప్పుల డి.మహేందర్, పెద్దవంగరకు చింత సృజన్‌లు పాల్గొంటారని తెలిపారు. బిజెపి శ్రేణులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశంలో బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు పల్లె కుమార్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# చలనచిత్ర రంగానికి అన్ని విధాలా సహకరిస్తాం

## వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి





**ప్రజాపక్షం / హనుమకొండ టౌన్ :** మోహన్ శ్రీవాస్తవ దర్శకత్వంలో ఆడిదల విజయపాల్ రెడ్డి నిర్మాణంలో తెరకెక్కిన త్రివణదారి బార్బరిక్ చిత్రం ప్రీమియర్ షో ఆదివారం హనుమకొండలోని ఏషియన్ మాల్ లో వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా చిత్ర యూనిట్ కి అభినందనలు తెలియజేస్తూ ఘనవిజయం సాధించాలని కోరుకున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పటికే సినిమా రంగానికి పెద్దపీటవేస్తూ, ప్రభుత్వపరమైన సహాయ సహకారాలు ఎప్పటికప్పుడు అందజేస్తున్న విషయాన్ని గుర్తుచేశారు. సినిమా పరిశ్రమకు కార్పొరేషన్ ఏర్పాటు చేసి దిల్ రాజును చైర్మన్ గా నియమించామని అన్నారు. హనుమకొండ, వరంగల్ వేదికగా చిత్రాలను చిత్రీకరించేందుకు అనువైన ప్రదేశాలు ఉన్నాయని, ఇక్కడి కళా సంపదను సినిమాల ద్వారా చాటి చెప్పి తెలుగు వైభవాన్ని ప్రపంచంలో చాటి చూపాలని కోరారు. స్థానిక శాసన సభ్యుడిగా సినిమా రంగంలో ఇక్కడ కావాల్సిన మౌలిక ఏర్పాట్లు తదితర అంశాలకు తాను ఎప్పుడు అండగా ఉంటానని సహాయ సహకారాలు అందిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ ప్రధాన కార్యదర్శి ఈవి శ్రీనివాస్ రావు, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ తోట వెంకటేశ్వర్లు, యువజన నాయకులు తోట పవన్, నటీనటులు ఉదయభాను, సత్యం రాజేష్, చిత్ర యూనిట్ తదితరులు పాల్గొన్నారు.

**బోనాల ముగింపు సందర్భంగా అన్నదానం**

తెలంగాణ సంస్కృతికి నిలువుటద్దం శ్రావణ మాస బోనాలు శనివారంతో ముగిసిన సందర్భంగా హనుమకొండ బాలసముద్రంలోని పోచమ్మ తల్లి దేవాలయంలో నిర్వహించిన మహా అన్నదాన కార్యక్రమంలో పాల్గొని ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి అన్నదాన వితరణ చేశారు.తొలుత అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేసారు. ఈ కార్యక్రమంలో స్థానిక డివిజన్ అధ్యక్షులు వల్లెపు రమేష్, కాంటెస్టెడ్ కార్పొరేటర్ బొంత సుజాత సారంగం, కార్పొరేటర్ రావుల కోమల నాయకులు పల్లపు రాజు, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# అస్వస్థతకు గురైన చిన్నారులను పరామర్శించిన ఎమ్మెల్యే సునితారెడ్డి



**ప్రజాపక్షం/నర్సాపూర్:**శివంపేట మండల పరిధిలోని రత్నాపూర్ గ్రామంలో ఆదివారం చోటుచేసుకుంది. అధికారుల పర్యవేక్షణ లేక రత్నాపూర్ అంగన్వాడీ లో శనివారం భోజనంతిన్న పిల్లలు అస్వస్థతకు లోనయ్యారు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే స్థానిక సునితాలక్ష్మారెడ్డి ఆదివారం నర్సాపూర్ ప్రభుత్వ ఆసుపత్రి లో చికిత్స పొందుతున్న పిల్లలను పరామర్శించరు వారికి మెరుగైన వైద్యం అందించాలని వైద్యులకు సూచించారు. ఎమ్మెల్యే సునితా రెడ్డి సీపీడీఓ హేమ భార్గవి ని ఫోన్ ద్వారా వివరణ కోరగా తాగునీటిలో సుందెలుక పడగా, అధి గమనించని పిల్లలు నీళ్ళు సేవించి అస్వస్థతకు గురయ్యారని తెలిపారు. ఎమ్మెల్యే సునితారెడ్డి పిల్లల తల్లి దండ్రులతో అన్ని విధాలుగా అండగా ఉంటామని భరోసానిచ్చారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ శ్రేణులు ,నర్సాపూర్ మం డల పార్టీ అధ్యక్షుడుభోగ శేఖర్, నాయకులు తదితరులు పాల్గొన్నా రు.

# రాష్ట్ర సీనియర్ బాల్ బాడ్మింటన్‌లో సత్తాచాటిన విద్యార్థులు

**ప్రజాపక్షం/జఫర్‌గడ్:** స్టేట్ బాల్ బ్యాడ్మింటన్‌లో పురుషులు ప్రథమ స్థానం కైవసం చేసుకోగా, మహిళలు ద్వితీయ స్థానం పొందారు. ఈనెల 23, 24వ తేదీలలో స్టేట్ లెవల్ అసోసియేసన్ బాల్ బ్యాడ్మింటన్ స్త్రీ, పురుషుల విభాగంలో కొమురం భీం జిల్లా గోలేటిలో నిర్వహించగా పోటీలలో మహిళా విభాగంలో పోటీ పడి స్వల్ప తేడాతో రన్నరప్‌గా ద్వితీయ స్థానంలో నిలిచారు. మండలంలోని కూనూరు ఉన్నత పాఠశాలకు చెందిన పూజశ్రీ, రిషతలు జాతీయ స్థాయికి ఎంపికైనట్లు పాఠశాల హెచ్‌ఎం ఎండీ పర్వాజ్ తెలిపారు. ఉమ్మడి వరంగల్ జిల్లా ఉపాధ్యక్షులు అయోధ్య, కోశాధికారి రాజిరెడ్డిల కృషితో విద్యార్థుల ఎంపికకు మార్గం సుగమం అయిందని వారికి హెచ్‌ఎం కృతజ్ఞతలు తెలిపారు. దీంతో విద్యార్థినులు పూజశ్రీ, రిషిత, ఫిజికల్ డైరక్టర్ సాయికుమార్‌లను హెచ్‌ఎం, ఉపాధ్యాయ బృందం ప్రత్యేకంగా అభినందించారు.

# కాకులమర్రిని విమర్శించే అర్హత మైలకు లేదు

**ప్రజాపక్షం/మంగపేట:**మండలంలో నర్సింహసాగర్ గ్రామంలో బిఅర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు ఉడుగుల శ్రీనివాస్ అధ్యక్షతన ఆదివారం నిర్వహించిన సమావేశంలో సొసైటి వైస్ చైర్మన్ కాడబోయిన నరేందర్ మాట్లాడుతూ, బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు కాకులమర్రి లక్ష్మణ్ బాబు నాయకత్వాన అధిక వర్షాలు వడగండ్ల వానతో నష్టపోయిన రైతుల పక్షాన రైతులకు నష్టపరిహారం వెంటనే విడుదల చేయాలని శనివారం ధర్నా చేస్తే కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు మైల జయరామిరెడ్డి ధర్నాకి అర్థం తెలియదని మాట్లాడడం విడ్డూరంగా ఉంది అని అన్నారు. జిల్లా అధ్యక్షులు లక్ష్మణ్ బాబు అన్నా ఆపద అంటే అనేకమంది పేద ప్రజలకు నేనున్నానంటూ ఎన్నో సహాయ సహకారాలు ఆర్థికంగా సహాయం అందించిన చరిత్ర లక్ష్మణ్ బాబు కు ఉంది.ఇప్పటికైనా మీకు చిత్తశుద్ధి ఉంటే వడగండ్ల వాన పడి నష్టపోయిన రైతులకు వెంటనే నష్టపరిహారాన్ని అందించాలని, అలాగే రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చినాక యూరియా కొరత అధికంగా ఉందని, మన ములుగు జిల్లాలో కూడా అనేక గ్రామాల్లో యూరియా కొరత ఉండి రైతులు మహిళలు చెప్పులను లైన్లో పెట్టుకుని పడిగాపులు పడాల్సిన దుస్థితి వచ్చిందని, ఈ సందర్భంగా కాడబోయిన నరేందర్ అన్నారు.

కెసిఆర్ ప్రభుత్వం ఉన్నప్పుడు రైతులకు 24 గంటల కరెంటు యూరియా కొరతలు లేకుండా ముందు జాగ్రత్తతో రైతులను రారాజులను చేసిన ఘనత కేసిఆర్ కి బీఆర్ ఎస్ పార్టీకి దక్కింది కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత రైతన్నల ఆత్మహత్యలు రాత్రిపూట కరెంటు సదుపాయం లేకుండా రైతులు పొలాల్లో పడుకునే దుస్థితి తీసుకువచ్చింది.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు గ్రామ రైతులు నాయకులు పాల్గొన్నారు.

# మట్టి వినాయకులను పూజిద్దాం పర్యావరణాన్ని కాపాడుకుందాం

## జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్

**ప్రజాపక్షం/జనగామ:** పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని, వినాయక చవితి పండుగ సందర్భంగా పూజలకు మట్టి వినాయక ప్రతిమలను వినియోగించి జల కాలుష్య నివారణకు సహకరించాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ పిలుపునిచ్చారు. ఆదివారం వరంగల్ ఉమ్మడి జిల్లా పొల్యూషన్ బోర్డు ఎగ్జిక్యూటివ్ అధికారి సునీత ఆధ్వర్యంలో బీసీ సంక్షేమశాఖ సహకారంతో జిల్లాకు సరఫరా చేసిన 2వేల వినాయక మట్టి ప్రతిమలను జిల్లా బీసీ సంక్షేమశాఖ ఆధ్వర్యంలో పంపిణి చేయనున్నామన్నారు. ప్లాస్టర్ ఆఫ్ పారిస్‌తో తయారయ్యే విగ్రహాలతో నీటిలోని క్రిమి కీటకాలు చనిపోయే ప్రమాదం ఉన్నందున విధిగా మట్టి ప్రతిమలను వినియోగించి జల కాలుష్య నివారణకు కృషి చేద్దామన్నారు.

# నెక్కొండలో పాకాల కవుల సమ్మేళనం



**ప్రజాపక్షం/నెక్కొండ:**వరంగల్ జిల్లా నెక్కొండ మండల కేంద్రంలో పాకాల కవుల సమ్మేళనం సమత భావనలు వినిపించిన కవులు. నెక్కొండలోని ప్రముఖ సహజ కవి రాపాక శ్రీనివాస్ ఇంటిపై ఏర్పాటు చేసిన పాకాల కవుల సమ్మేళనం ఉత్సాహంగా జరిగింది. ప్రతినెల ఏదో ఒక కవి ఊర్లో నిర్వహించే పాకాల కవుల సమ్మేళనం ఈసారి నెక్కొండ రాపాక శ్రీనివాస్ ఇంటిపై నిర్వహించారు. ఈ సందర్భంగా కవులు మాట్లాడుతూ, సామాజికంగా దేశంలో, రాష్ట్రంలో, ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై కవుల కలాలు స్పందించి వ్రాసే కవితలు, వ్యక్తులను కాకుండా, ప్రభుత్వాలను, వ్యవస్థలను కదిలించాలని తద్వారా బడుగు బలహీన వర్గాలకు కవుల కలల నుండి జాలువారిన రాతలతో వారి తల రాతలు మారినప్పుడే కవి కలం, హృదయం, సేద తీరుతుందని వారన్నారు. రాపాక శ్రీనివాస రాసిన కవితలను కవులు తమదైన శైలిలో సమీక్షించారు. కవులు భావ జాలపరంగా శాస్త్రీయంగా ఆధునికంగా ఉండాలని సామాజిక స్పృహతో నిబద్ధతతో ఒక కమిట్ మెంట్ తో ఉండాలని కవి అన్వర్ అన్నారు. కవుల సమ్మేళనంలో లక్ష్యాలు ఉద్దేశాలను యువ కవి బండారు రాజ్ కుమార్ తెలిపారు. సీనియర్ కవులు శిల్ప జగదీష్, యాకూబ్ రెడ్డి, లీడ్ ఫౌండేషన్ కాసుల రవికుమార్ , డాక్టర్ తండా హరీష్ కుమార్, చిట్ల ప్రేమ్ కుమార్, వడ్లకొండ దయాకర్ ,కళ్యాణి కుంజ, కుమార్, శ్రీనివాస్, గన్నోజు ప్రసాద్, ఎలికట్ట శ్రీనివాస్, మందుల పరమాత్మ, నాగరాజు, తదితరులు వారి కవిత్వాన్ని వినిపించారు.

# ఘనంగా చిలుముల కిషన్ రెడ్డి వర్ధంతి



**ప్రజాపక్షం/కౌడిపల్లి :**స్వర్గీయ చిలుముల కిషన్ రెడ్డి సేవలు మరువలేనివని మాజీ ఎమ్మెల్యే మదన్ రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం మండల కేంద్రమైన కౌడిపల్లి లో కిషన్ రెడ్డి ఆరవ వర్ధంతి ఘనంగా నిర్వహించారు. వర్ధంతికి మెదక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆంజనేయులు గౌడ్, గ్రంథాలయ సంస్థ చైర్మన్ సుహాసిని రెడ్డి, చిలిపిచెడు మాజీ జెడ్పిటిసి శేషు సాయి రెడ్డిలు స్మృతి వనంలో పూల మాల వేసి నివాళులర్పించారు. వారు మాట్లాడుతూ, స్వర్గీయ కిషన్ రెడ్డి రాజకీయ జీవితంలో అత్యున్నత స్థానం సంపాదించి ప్రజలతో మమేకంగా ఉండి ప్రజల కోసం పనిచేస్తూ ఉండేవాడన్నారు. సిపిఐ పార్టీలో ఉన్నప్పుడు ప్రతి గ్రామంలో పేదల పక్షాన పోరాడిన వ్యక్తిగా పేరుగాంచారని తెలిపారు. ప్రతిక్షణం గ్రామీణుల కోసం తనవంతు కృషిగా పనిచేసే వ్యక్తి అని కొనియాడారు. నర్సాపూర్ నియోజకవర్గంలో టిఆర్ఎస్ పార్టీ స్థాపించింది కిషన్ రెడ్డి అని తెలిపారు. కిషన్ రెడ్డి చేసిన సేవలను గుర్తు చేసుకుని ఆయన అడుగుజాడల్లో నడవాలని అన్నారు. కిషన్ రెడ్డి జ్ఞాపకార్థం మండలంలోని కౌడిపల్లి భవన కార్మికులకు బోరు వేయించారు. ఈ కార్యక్రమంలో జిల్లా డిసిసిబి మాజీ అధ్యక్షులు గోవర్ధన్ రెడ్డి సిడిసి మాజీ చైర్మన్ దుర్గారెడ్డి, మాజీ సర్పంచ్ వెంకటేశ్వర రెడ్డి, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శ్రీనివాస్ రావు, జిల్లా పార్టీ ప్రధాన కార్యదర్శి సయ్యద్ పాషా, పిఎసిఎస్ మాజీ వైస్ చైర్మన్ చిన్నంరెడ్డి, చంద్రం దుర్గ గౌడ్, చంద్రం కృష్ణ గౌడ్, రాందాస్ పల్లి శ్రీనివాస్, అడ్వకేట్ చిరంజీవి, మాజీ సర్పంచులు నరహరి నర్సింగరావు, కురుమ షేకులు మండల ముదిరాజ్ సంఘం అధ్యక్షులు మాటూరి శాకయ్య ఉన్నారు.

# రేగోడ్‌లో లయన్స్ క్లబ్ చైర్మన్‌గా కలేటి వినయ్



**ప్రజాపక్షం/రేగోడ్:**శ్రీగోకర్ణేశ్వర ఆలయంలోని ఆదివారం లైన్స్ క్లబ్ అధ్వర్యం లో నూతన కమిటీ ఏర్పాటు చేశారు ప్రసిడెంట్ గా కలేటి వినయ్ కుమార్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు డిస్టిక్ గవర్నర్ ప్రదీప్ కూమార్ అధ్వర్యంలో రేగోడ్ నూతన వాసవి క్లబ్ ఎన్నిక చేశారు ప్రధాన కార్యదర్శి గున్న వెంకటేశం కార్యదర్శి శివ శంకర్ నియమితులయ్యారు నూతన కమిటీ అధ్వర్యంలో కస్తూర్బా విద్యాలయంలో బుక్స్ పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో వట్టిపల్లి ఏఎంసి డైరెక్టర్ శ్రీధర్ గుప్తా గున్న ప్రభాకర్ శ్రీనివాస్ కృష్ణ రమేష్ నందకుమార్ సంతోష్ దత్తు పాల్గొనారు

# అప్పుడు ఒక న్యాయం ఇప్పుడు ఒక న్యాయమా..?

**ప్రజాపక్షం/నెక్కొండ:**వరంగల్ జిల్లా నెక్కొండ మండలంలో గతంలో జిల్లా పరిషత్ ఫ్లోర్ లీడర్ గా పెద్ది స్వప్న కొన్ని కార్యక్రమాలలో పాల్గొంటే ఆనాటి ప్రతిపక్ష నాయకుని హోదాలో సొంటి రెడ్డి రంజిత్ రెడ్డి, పెద్ది స్వప్న కు పాల్గొనే పాల్గొనె విమర్శించారు. కానీ అదే సొంటి రెడ్డి రంజిత్ రెడ్డి శుక్రవారం శాసనసభ్యుడు దొంతి మాధవరెడ్డి జిల్లా అడిషనల్ కలెక్టర్ వీడిలా సమక్షంలో ఈ ఆరవతతో కూర్చున్నారు. తెలపాలని ఆనాడు ఒక న్యాయం ఈనాడు ఒక న్యాయమా ఇలాంటి వాటిని సహజంగా సహించని దొంతి మాధవరెడ్డి ఎలా దీన్ని సమర్థించారొ అర్థం కావట్లేదని భారత రాష్ట్ర సమితి అధ్యక్షుడు సంఘని సూరయ్య, నియోజకవర్గం భారత రాష్ట్ర సమితి నాయకుడు ప్రముఖ న్యాయవాది కొమ్ము రమేష్ యాదవ్ లు విలేకరుల సమావేశంలో అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ గతంలో భారత రాష్ట్ర సమితి చేసిన పనులను ప్రారంభిస్తూ పనుల జాతర అనడం ఆ పార్టీ నేతలకు తగదని కొత్తగా మీరు ఏం తెచ్చారొ వాటిని ప్రారంభించుకోవాలని వారు ప్రభుత్వానికి సూచించారు. ప్రస్తుతం రాష్ట్రం వ్యాప్తంగా రైతులు యూరియా కోసం తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఇది మనం నిత్యం చూస్తున్నామని, రైతు ప్రభుత్వం అని చెప్పుకునే కాంగ్రెస్ ఏం చేస్తుందో తెలపాల్సిన అవసరం ఎంతైనా ఉందని, వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బాధ్యతగల అధికారులు, మంత్రులు పొంతన లేని ప్రకటనలు చేస్తూ రైతులను అయోమయానికీ గురి చేస్తున్నారని వారన్నారు. కొందరు అధికారులు, మంత్రులు ఎమ్మెల్యేలు రాష్ట్ర వ్యాప్తంగా సరిపడా యూరియా ఉందని అనడం ఢిల్లీలో కేంద్ర మంత్రులను రాష్ట్రానికి సరిపడా ఏరియా సరఫరా చేయండి అని చేయాలని వినతి పత్రాలు ఇవ్వడంతో ఏది నమ్మలో తెలియని అయోమయ స్థితిలో రైతులు, ప్రజలు, ఉన్నారని అంత వారు గమనిస్తున్నారని వారన్నారు. కార్యక్రమంలో కట్కూరి నరేందర్ రెడ్డి, సత్యం, నెక్కొండ మాజీ ఉపసర్పంచ్ వీరభద్రం పాల్గొన్నారు.

## ఉరివేసుకొని మహిళా మృతి

ప్రజాపక్షం/నిజాంపేట్:నిజాంపేట మండల కేంద్రానికి చెందిన ఓగుల రాజమణి భర్త మల్లయ్య, వయస్సు 51 సం॥ లు గత 2 సం॥ ల నుండి ఫీడ్స్ వ్యాధి తో బాధపడుతూ మానసిక పరిస్థితి బాగా లేక ఇబ్బంది పడుతుండగా ప్రైవేట్ హాస్పిటల్స్ లో చికిత్స చేయించిన ఆరోగ్యం నయం కాకపోవడం తో మనస్తాపం చెంది జీవితం పై విరక్తి తో తేదీ శనివారం రోజున సాయంత్రం సమయంలో ఇంట్లో ఎవరు లేని సమయం లో గదిలో ఉన్న ఫ్యాన్ కు చీర తో ఉరి వేసుకొని చని పోయిందని మృతురాలి కొడుకు సురేష్ ఈ రోజు పిర్యాదు ఇవ్వగ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తు న్నట్లు నిజాంపేట యస్.ఐ రాజేష్ తెలిపినారు.

## పురుగుల మందు తాగి యువకుడు మృతి..

ప్రజాపక్షం/బెజ్జంకి:పురుగు మందు తాగి యువ కుడు మృతి చెందిన సంఘటన మండల పరిధి లోని గుగ్గిళ్ళ గ్రామంలో ఆదివారం చోటు చేసు కుంది.పోలీసులు తెలిపిన వివరాల మేరకు బానాల రఘు (22) పదవ తరగతి చదివి గత సంవత్సరం హైదరాబాద్‌లో ఐటిఐ పూర్తి చేశాడు.ఉద్యోగం కోసం ప్రయత్నాలు చేసిన ఫలితం లేకపోవడంతో మనస్తాపం చెంది ఈ నెల 21న తమ వ్యవసాయ భూమి వద్ద పురుగుల మందు తాగడంతో గమనించిన కుటుంబ సభ్యులు సిద్దిపేట ప్రభుత్వాసుపత్రికి తరలించ డంతో మెరుగైన వైద్యం కోసం ప్రైవేట్ ఆసుపత్రికి తరలించి చికిత్స అందించగా చికిత్స పొందుతూ మృతి చెందాడు,మృతుడి తండ్రి బానాల స్వామి పిర్యాధు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తు న్నట్లు ఎస్ఐ బి.సౌజన్య తెలిపారు.

## పోలీస్ శాఖ ఆధ్వర్యంలో క్రీడల పోటీలు..

ప్రజాపక్షం/బెజ్జంకి:మత్తు పదార్థాల వినియోగం వలన కలిగే అనర్థాలపై అవగాహన కల్పించేందు కు సిద్దిపేట సిపి ఆదేశాల మేరకు స్థానిక పోలీస్ శాఖ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో క్రికె ట్,వాలీబాల్,ముగ్గుల పోటీల క్రీడలను ఈ నెల 2 5 నుండి నిర్వహించనున్నట్లు ఆదివారం ఎస్ఐ బి .సౌజన్య తెలిపారు.క్రికెట్ టోర్నమెంట్ ఆర్గనైజర్ గా కానిస్టేబుల్ శ్రీనివాస్ వ్యవహరిస్తారని మండ లంలోని ప్రజలు,యువతి యువకులు క్రీడల్లో పాల్గొని విజయవంతం చేయాలని సూచించారు.

## పోలీస్ కమిషనరేట్‌లో సిటీ పోలీస్ యాక్టు అమలు

ప్రజాపక్షం/ సిద్దిపేట : సిద్దిపేట పోలీస్ కమిషన రేట్ పరిధిలో సెక్షన్ 30 పోలీసు యాక్టు 1861, సిటి పోలీస్ యాక్టు 1348 ప్రకారం ఈనెల26 నుండి సెప్టెంబర్ 10 వరకు సిటీ పోలీస్ యాక్టు అమలులో ఉంటుందని సిద్దిపేట పోలీస్ కమిష నర్ అనురాధ తెలిపారు. ఈమేరకు ఆదివారం పత్రిక ప్రకటన విడుదల చేశారు. కమిషనరేట్ పరిధిలో ఏలాంటి ధర్నాలు, ర్యాలీలు, రాస్తారో కోలు, సభలు, సమావేశాలు అనుమతి లేకుండ నిర్వహించవద్దన్నారు. బందేల పేరిట వివిధ కారణాలు, చూపు తూ బలవంతంగా వివిధ సంస్థలు, కార్యాలయాలు మూసివేయాలని వత్తిడి, బెదిరింపులకు పాల్పడేవారిపై చట్టప్ర కారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. శాంతిభద్రతల పరిరక్షణ కోసం నిరంతరం శ్రమి స్తున్న పోలీసులకు అన్ని వర్గాల ప్రజలు సహ కారం అందించాలని సిపి అనురాధ సూచిం చారు. నిబంధనలు ఉల్లంఘించిన వారిపై 223 బిఎన్ఎస్. పోలీస్ సెక్షన్ 30, 1861 ప్రకారం చర్యలు తీసుకోనున్నట్లు సిపి హెచ్చరించారు.

# హామీలు అమలు చేయని రేవంత్ రెడ్డి ప్రభుత్వం

ప్రజాపక్షం/నర్సాపూర్:కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు కొత్త పింఛన్లు మంజూరు చేయడం లేదని, పాత పాత పింఛన్లు పెంచడం లేదని ఎమ్మార్పీ ఎస్ రాష్ట్ర అధ్యక్షులు మందకృష్ణ మాదిగ అన్నారు. ఆదివారం నర్సాపూర్ పట్టణంలోని చాముండేశ్వరి కళ్యాణ మండపంలో నియోజకవర్గ స్థాయి పెన్షన్ దారుల నియోజకవర్గస్థాయి సన్నాక సమావేశం నిర్వ హించారు. దీనికి ముఖ్యఅతిథిగా హాజరైన మంద కృష్ణ మాదిగ మాట్లాడుతూ, రాష్ట్రంలో వికలాంగు లను వృద్ధులను, వితంతువులను, పింఛన్ పెంపు విష యంలో మోసం చేసిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 20 నెలలు గడిచిందన్నారు. ఎన్నికల సమయంలో పింఛన్లు పెంచుతావని అధికా రంలోకి వచ్చి నా కాంగ్రెస్ ప్రస్తుతం ఉన్న పింఛన్లను పెంచకపోవడం బాధాకరమన్నారు. రాష్ట్రంలో 10 లక్షల మంది దరఖాస్తులు చేసుకున్నారని 60 లక్షల వరకు పేద కుటుంబాలు వార ఉన్నారని గుర్తు చేశారు. కాంగ్రెస్ గెలిచి మోసం చేస్తే ప్రతిపక్షం లో ఉన్న బిఆర్ఎస్ పార్టీ మాట్లాడకుండా మోసం చేస్తుంద న్నారు.కొత్త పింఛన్లు మంజూరు చేయాలని పాత పింఛన్లు పెంచాలని డిమాండ్ తో సెప్టెంబర్ 9న హైద రాబాదులో భారీ మహాసభ నిర్వహిస్తున్నట్లు తెలి పారు. దీంతోపాటు 25 డిమాండ్లు ఉన్నాయని ఈ భారీ మహాసభను వికలాంగులు వితంతువులు వృద్ధులు అధిక సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలని అన్నారు. ఈ భారీ మహాసభకు భారీగా తరలిరావాలని ఇప్పటి వరకు 75 నియోజకవర్గాల్లో సన్నాక సమావేశాలు నిర్వహించడం జరిగిందని తెలి పారు. అనంతరం నర్సాపూర్ పట్టణానికి చెందిన దళిత సంఘాల నాయకుడు సూరారం నరసింహులు, మందకృష్ణ మాదిగను శాలువాతో సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో వికలాంగుల హక్కుల పోరాట మెదక్ జిల్లా అధ్యక్షులు పాండు, ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు చెట్లపల్లి యాదగిరి, జిల్లా ఇంచార్జ్ బొజ్జ సైదుల్, జిల్లా కళామండలి అధ్యక్షులు ,కళాకారులు , ఎమ్మార్పీఎస్ నాయకులు తదితరులు ఉన్నారు.

# ధ్యానంతో సంపూర్ణ ఆరోగ్యం, మానసిక ప్రశాంతత

### ఎమ్మెల్సీ డాక్టర్ వంటేరు యాదవ రెడ్డి



ప్రజాపక్షం/గజ్వేల్:ధర్మారెడ్డి శివారులోని శ్రీ పాండవ కృష్ణ ధ్యాన క్షేత్రం వద్ద ఆదివారం ఎమ్మెల్సీ డాక్టర్ వంటేరు యాదవ రెడ్డి హైమాస్ట్ లైట్ ప్రారం భించారు. ఎమ్మెల్సీ నిధులతో ఈ పథకాన్ని ప్రారంభిం చగా, సూర్య నమస్కారం బృందం, పిరమిడ్ మాస్టర్స్ సభ్యులు ధ్యాన మందిరం విశిష్టతను వివరించారు. అనంతరం ఎమ్మెల్సీ డాక్టర్ వంటేరు యాదవ రెడ్డి ధ్యాన మందిరం ప్రత్యేకత, ఆధ్యాత్మిక కార్యక్రమా లను అభినందిస్తూ భవిష్యత్తులో సహాయ సహకారం అందిస్తామని తెలిపారు. అదే విధంగా ధ్యాన క్షేత్రంలో ప్రతి రెండో ఆదివారం, నాలుగవ ఆది వారం, పౌర్ణమి మరియు అమావాస్య రోజుల్లో సాయంత్రం ఉచిత ధ్యాన శిక్షణ కార్యక్రమాలు జరు గుతుండగా, ప్రతి ఒక్కరూ పాల్గొని ధ్యానంతో మానసి కంగా, ఆరోగ్యంగా ఉండాలని ఆకాంక్షించారు. అవ సరమైన ప్రతిచోట ఎమ్మెల్సీ నిధులు కేటాయించను న్నట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో ఆపన్న హస్తం అధ్యక్షులు బాలచంద్రం, సూర్య నమస్కార బృందం అధ్యక్షులు సుభాష్ రెడ్డి, నర్సింలు, రమేష్, రాజిరెడ్డి, బ్రహ్మచారి, నరసింగరావు, ప్రభాకర్, ప్రశాంత్, వేణు, మల్లికార్జున్, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

# "నాయి బ్రాహ్మణుల కమ్యూనిటీ భవనానికి నిధులను అందిస్తా"



ప్రజాపక్షం/మద్దూరు/ధూళిమిట్ట : వైద్యవృత్తిని ప్రపంచానికి పరి చయం చేసిన వృత్తిగా, నేటి డాక్ట ర్లకు తీసిపోకుండ ప్రత్యక్ష సేవలు చేసే కులవృత్తి దారులు నాయి బ్రాహ్మణులు అని, ఆరోగ్య విష యంలో రాజీలేని సేవలు చేస్తులను ఆదుకోవడా నికి, రాష్ట్ర ప్రభుత్వం కృషి చేయాలని, తెలం గాణ రాష్ట్ర ప్రభు త్వంలో అన్ని కులా లకు సముచిత స్థానం అందిస్తున్నారని, తమ నాయిబ్రాహ్మణులను ప్రభుత్వం తరపున చేయూత అందిస్తామని యాదాద్రి భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు. సమాజంలో తరతరాలుగా వివక్షకు గురవుతున్న నాయిబ్రాహ్మణులు రాజకీయంగా ఎదుగాలని సూచించారు. వివిధ కార్యక్రమాలలో భాగంగా చేర్యా లకు వచ్చిన యాదాద్రి భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డికి ధూళిమిట్ట మండల నాయిబ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో అధ్య క్షులు, ప్రధాన కార్యదర్శులు కొండూరి అరవింద్, తిరుపతులు సిద్దిపేట జిల్లా ప్రధాన కార్యదర్శి కొండూరి సతీష్‌కుమార్ సమక్షంలో ధూళిమిట్ట నాయి బ్రాహ్మణ కమ్యూనిటీ భవనంకు నిధులను అందించా లని కోరుతూ, ఉమ్మడి మద్దూరు మండల తాజామాజీ జడ్పిటీసి గిరి కొండల్ రెడ్డి, జనగామ యూత్ కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ చెట్కూరి కమలాకర్ యాదవ్‌లతో కలసి ఎంపి చామల కిరణ్ కుమార్ రెడ్డి వినతి పత్రం అందజేశారు. దీనిపై ఎంపి కిరణ్ కుమార్ రెడ్డి నిధులు అందిస్తానని హామి ఇచ్చారు. ఈ సందర్భంగా నాయిబ్రాహ్మణ సేవా సంఘం సిద్దిపేట జిల్లా ప్రధాన కార్యదర్శి, ధూళిమిట్ట మండల గౌరవ అధ్యక్షులు కొండూరి సతీష్‌కుమార్, మాట్లాడుతూ... మానవ జీవితానికి నాగరికత నేర్పిన వృతి, మనిషి పుట్టిన నుండి గిట్టే వరకు సేవా చేస్తూన్న కులవృత్తి, సాటి మనుషులను వెలుగుల్లో అందంగా తీర్చిదిదుతున్న వారి జీవితాల్లో చీకటులు కమ్ముకుంటున్నాయని అన్నారు. రోజురోజుకు ఆర్థికంగా చితికిపోతూ... మైనారిటీలోకి పడిపోతున్న తమ నాయిబ్రాహ్మణ కుల నాయిబ్రాహ్మణ (మంగలి) కులస్తులు అభ్యున్నతికి ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టాలని, కార్పోరేషన్ ఏర్పాటు చేసి తక్షణ సహాయం ప్రకటించి ప్రతి కుటుం బానికి ప్రత్యేక నిధులు విడుదల చేయాలని ప్రభు త్వాన్ని విజ్ఞప్తి చేశారు. వైద్యవృత్తిని ప్రపంచానికి పరి చయం చేసిన వృత్తిగా, నేటి డాక్టర్లకు తీసిపోకుండ ప్రత్యక్ష సేవలు చేసే కులవృత్తి దారులు నాయి బ్రాహ్మ ణులు అని, ఆరోగ్య విషయంలో రాజీలేని సేవలు చేసే తమ నాయిబ్రాహ్మణులకు నేడు భరోసాలేని జీవితాలు జరుపుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పక్కన ఉన్న రాష్ట్రాలలో నాయిబ్రాహ్మణులకు పలు విధాలుగా ప్రభుత్వాలు ఆదుకోంటూ, ప్రభుత్వం ప్రత్యేకంగా పరోక్షంగా చట్టసభల్లో అవకాశాలను కూడ కల్పిస్తు న్నారని గుర్తు చేశారు. తెలంగాణలో కూడ ఇక్కడి ప్రభుత్వం తమ కులంకు ఆర్థిక భరోసాతో పాటుగా, నామినేట్ పదవులు అందించాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి విజ్ఞప్తి చేశారు. తమ నాయిబ్రాహ్మణ క మ్యూనిటీ హాల్‌కోసం ఎంపి కిరణ్ కుమార్ రెడ్డి ని ధులు అందిస్తానని హామి పట్ల హర్షం వ్యక్తం చేస్తూ జి ల్లా కమీటీ తరుపున జిల్లా ప్రధాన కార్యదర్శి,కోశాధికా రులు కొండూరి సతీష్‌కుమార్, రాజ్‌కుమార్‌లు, మ రియా మండల కమీటీ తరుపున ధూళిమిట్ట మండల సంఘం అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు కొండూరి అరవింద్, తిరుపతిలు ధూళిమిట్ట మండల ఉపాధ్య క్షులు సూరంపల్లి బాల్‌రాజు, కోశాధికారి కొండూరి రవి, నాయకులు పందిళ్ల శ్రీనివాస్, సూరంపల్లి రాజులు ధన్యవాదాలు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు, నాయి బ్రాహ్మణ కులస్థులు పాల్గొన్నారు.

# రోడ్డు విస్తరణ కోసం ఎమ్మెల్యేకు వినతి

### సానుకూలంగా స్పందించిన మైనంపల్లి రోహిత్



ప్రజాపక్షం/పాపన్నపేట:మండల కేంద్రమైన పాపన్నపేట నుంచి కొంపల్లి వరకు రోడ్డు విస్తరణ మరియు కొత్తపల్లి వంతెన వద్ద పెండింగ్ లో ఉన్న రోడ్డు నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని కోరుతూ పాపన్నపేట మండల నాయకులు ఆదివారం ఎమ్మెల్యే రోహిత్ రావుకు వినతి పత్రం అందజేశారు. పాపన్నపేట నుంచి కొంపల్లి వరకు పది కిలోమీటర్ల సింగిల్ రోడ్డు పూర్తిగా గుంతల మయంగా మారిందని, అనేక మూలమలుపులు ఉండడం వలన మండల కేంద్రానికి రాకపోకలు సాగించే ప్రయా ణికులు రోడ్డు ప్రమాదాల బారిన పడుతున్నారని డబుల్ రోడ్డు నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని వారు ఎమ్మెల్యే దృష్టికి తీసుకువెళ్లగా ఎమ్మెల్యే స్పందించినట్లు వారు తెలిపారు. దాంతో పాటు కొత్తపల్లి వంతెన వద్ద పెండింగ్ లో ఉన్న రోడ్డు నిర్మాణానికి సైతం చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లినట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో పార్టీ కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షులు ప్రభాకర్ రెడ్డి, సీనియర్ నాయకులు ప్రశాంత్ రెడ్డి, పార్టీ నాయకులు బాబర్, డీలర్ శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

## మాజీ సర్పంచ్ మృతి పట్ల మాజీ ఎమ్మెల్యే దిగ్భ్రాంతి

ప్రజాపక్షం/పాపన్నపేట:మండల పరిధిలోని నాగుసాన్ పల్లి మాజీ సర్పంచ్ కరచర్ల భూదేవి ఆకస్మిక మృతి పట్ల మెదక్ మాజీ ఎమ్మెల్యే పట్లోళ్ల శశిధర్ రెడ్డి తీవ్ర దిగ్భ్రాంతి తెలియజేశారు. శనివారం రాత్రి ఏడుపాయల మాజీ చైర్మన్ నరసింహులు గౌడ్ తల్లి కరచర్లభూదేవి స్వగృహంలో ఆకస్మికంగా మరణించారు. రాజకీయ నేపథ్యం కలిగిన కుటుంబంలో భూదేవి మరణిం చడంతో బాలి సంఖ్యలో నాయకులు పాల్గొని మృతదేహా నికి ని వాళులు అర్పించి, ఆదివారం స్వగ్రామంలో జరిగిన అంత క్రియలో పాల్గొన్నారు. మెదక్ మాజీ ఎమ్మెల్యే శశిధర్ రెడ్డి పిరియడులో వారి భర్త కర్చర్ల దుర్గా గౌడ్, జడ్పిటిసిగా గెలపొందిన తర్వాత అనారోగ్యంతో దుర్గా గౌడ్ మరణించారు. ఉప ఎన్నికలలో కర్చుల భూదేవి జడ్పిటిసిగా పోటీ చేసి ఓటమి పాలయ్యారు. వారి తనయుడు కరచర్ల నరసింహులు గౌడ్ ను ఏడుపాయల చైర్మన్ గా నర్సింలు గౌడ్ ను పట్లోళ్ల శశిధర్ రెడ్డి నామినేట్ చేశారు. కొత్తపల్లి సొసైటీ చైర్మన్ రమేష్, మాజీ జెడ్పిటిసి మల్లప్ప, జిల్లా కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షుడు మధుసూదన్ రెడ్డి, రైతు సేవా సమితి మాజీ అధ్యక్షులు తాడేపు సోములు, తాజా మాజీ సర్పంచ్ గురుమూర్తి గౌడ్, మాజీ సర్పంచులు భూమయ్య, రాజేంద్ర రావు, నాయకులు వేంకోబా , పంతులు కిషన్ తదితరులు పాల్గొన్నారు.

## స్వాతంత్ర్య సమరయోధుడికి ఘన నివాళి

ప్రజాపక్షం/అల్లాదుర్గం:అల్లాదుర్గం గ్రామానికి చెందిన స్వాతంత్ర సమరయోధులు మజ్జిగ ఈశ్వరయ్య (96) శనివారం రాత్రి తుది శ్వాస విడిచారు. ఈ సందర్భంగా ఆదివారం విషయం తెలుసుకున్న పలువురు నాయకులు, వివిధ గ్రామాల ప్రజలు తరలివచ్చి ఆయనకు ఘనంగా నివాళులర్పించి, ఆయన కుటుంబాన్ని ఓదార్చి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. మృతి చెందిన స్వతంత్ర సమరయోధుని అంతిమయాత్ర లో భారీ సంఖ్యలో వివిధ గ్రామాల ప్రజానీకం, నాయకులు పాల్గొన్నారు . సందర్భంగా ఆయన పార్థివ దేహం పై జాతీయ జెండాను ఉంచి తుది వీడ్కోలు పలికారు. ఈ కార్యక్రమంలో రైల్వే బోర్డ్ మెంబర్ మాజీ ఎంపీపీ కాశీనాథ్, అల్లాదుర్గ అసెంబ్లీ నియోజకవర్గ సాధన సమితి అధ్యక్షులు బ్రహ్మం, కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు బలరాం, బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు నర్సింలు, కాగితపల్లి మాజీ సర్పంచ్ బేతయ్య, శివరాం రాథోడ్, వివిధ పార్టీ నాయకులు, పలువురు పాత్రికేయులు, వివిధ గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.



## నిబద్ధత కలిగిన కమ్యూనిస్టు నేత సురవరం

### సిపిఐ రాష్ట్ర నాయకుడు వీర్ల ప్రకాశ్‌రావు

**ప్రజాపక్షం/సంగారెడ్డి :** సిపిఐ మాజీ ప్రధాన కార్యదర్శి, ప్రముఖ పార్లమెంటరీయన్ నిబద్ధత కలిగిన కమ్యూనిస్టు నాయకుడు సురవరం సుధాకర్‌రెడ్డి ఆయన మరణం సిపిఐ పార్టీకి తీరని లోటని సిపిఐ ఉమ్మడి మెదక్ జిల్లా కార్యదర్శి ,రాష్ట్ర నాయకులు వీర్ల ప్రకాశ్‌రావు తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఆదివారం సిపిఐ రాష్ట్ర కార్యాలయం మగ్దుం భవన్‌లో ఆయన భౌతిక కాయంపై పూల మాలలు వేసి నివాళ్లుల్పరించారు. వారితో పాటు భౌతిక కాయంపై పూల మాలు వేసిన వారిలో సంగారెడ్డి జిల్లా సహాయ కార్యదర్శి, ఎం.ఎ.రెహమాన్, ప్రజాపక్షం జిలా స్టాప్ రిపోర్టర్ ఎం. మన్మధరావు తదితరులు ఉన్నారు.



## గణేష్ ఉత్సవాలకు రూ.90వేల విరాళం

### బిఆర్‌ఎస్ యువ నాయకుడు పడమటి అనంత్‌రెడ్డి

**ప్రజాపక్షం/కొండాపూర్ :** వినాయక నవరాత్రి ఉత్సవాలకు రూ 90వేల విరాళమును బిఆర్‌ఎస్ యువ నాయకుడు పడమటి అనంత్‌రెడి అందించారు. మండల పరిధిలోని గుంతపల్లి గ్రామంలో దుర్గాభవాని యువజన సంఘం ఆధ్వర్యంలో నిర్వహించే వినాయక నవరాత్రి ఉత్సాలకు బిఆర్‌ఎస్ యువ నాయకులు పటమటి అనంత్‌రెడ్డి తన భక్తితో ఉత్సవాల నిర్వహణకు రూ.90 వేల రూపాలయను దుర్గా భవాని యువజన సంఘం సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నవరాత్రి ఉత్సవాలను శాంతియుతంగా పండగ వాతావరణంలో జరుపుకోవాలని సంఘం సభ్యులకు సూచించారు.

## రేగోడ్‌లో గడి మైసమ్మకు ప్రత్యేక పూజలు

**ప్రజాపక్షం/రేగోడ్ :** మండల కేంద్రంలోని గండి మైసమ్మ ఆలయంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. హైదరాబాద్ వాస్తవ్యులు మస్తాన్ రావు గండి మైసమ్మ అమ్మవారికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు చేశారు. అమ్మవారికి త్రిశూలం పూజ ఎలక్ట్రానిక్ హారితి డ్రామాలోకం అమ్మవారికి విరాళంగా ఇచ్చారు.
అనంతరం మహరాజ్ మాట్లాడుతూ మైసమ్మ దీవెనలు ఎల్లప్పుడు ఉండాల మైసమ్మ దీవనలు ఉంగాయని అన్నారు. ఈ కార్యక్రమంలో పూజారి శ్రావణ్ గోవింద్ జైన్ అంజనేయులు అల్లాదుర్గ్ కాంగ్రెస్ నాయకులు జోగినాథ్ గౌడ్ భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# అన్ని దానాలలోకి రక్తదానం మహాదానం

### ఎమ్మెల్యే చింతాప్రభాకర్



**ప్రజాపక్షం/సంగారెడ్డి :** బ్రహ్మ కుమారి సంస్థ మెగా రక్తదాన శిభిరం ఆదివారం రోజు సంగారెడ్డిలోని బ్రహ్మకుమారి సంస్థ ఆధ్వర్యంలో దాది ప్రకాష్ మణి 18వ స్మృతి దివస్ సందర్భంగా భారతదేశ ,నేపాల్ దేశాలలో అన్ని బ్రహ్మకుమారి సంస్థలలో రక్తదాన శిభిరాలు నిర్వహించడం జరిగింది. అన్ని దానాల కన్న రక్తదానం మహాదానమని సంగారెడ్డి ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ అన్నారు.
ఆరోగ్యంగా ఉన్న వారు ప్రతి మూడు నెలలకు ఒకసారి రక్తదానం చేయడానికి ముందుకు రావాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మంజీరా రోటరీ క్లబ్ సంగారెడ్డి సభ్యులు, లయిన్స్ క్లబ్‌సభ్యులు, రెడ్డి క్లాస్ సొసైటీ సభ్యులు ఆదర్శ జమాక్స్ కాలనీ సభ్యులు, బ్రహ్మకుమారి సంస్థ చుట్టుపక్కల కాలనీ సభ్యులందరూ ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా సభ్యులు పాల్గొని రక్తదానం శిబిరాన్ని విజయవంతం చేశారు. ఈ కార్యక్రమం చేపడుతున్నందుకు పలు సంస్థలు, సమాజం, అందరూ అభినందిస్తున్నారు. ఈ కార్యక్రమంలో రోటరీ క్లబ్ కార్యదర్శి సిహెచ్ అంజయ్య, ఆదర్శ జిమెక్స్ కాలనీ అద్యక్షులు బి. యేసయ్య, రోటరీ సభ్యుడు లింగాగౌడ్, రెడ్ క్లాస్ సొసైటీ సభ్యురాలు రొయ్యల జ్యోతి తెలంగాణ యువజన సంఘాల రాష్ట్ర అద్యక్షులు కూన వేణు ,సంగారెడ్డి యోగ సమితి అద్యక్షులు దినేష్, డాక్టర్ శంకర్, బి.కె విజయ లక్ష్మి , బికే అన్నపూర్ణ, బికే రాదిక జగదీష్, బికే రాజవర్ధన్ ,బికె సంతోష్, విశ్రాంతి మండలవిద్యాధికారి డి. అంజయ్య పాల్గొన్నారు.

### తెలగాణ ప్రైవేట్ స్కూల్స్ అసోసియేషన్

# సిద్దిపేట జిల్లా అధ్యక్షుడిగా భగవాన్‌రెడ్డి

### * ప్రైవేటు పాఠశాలల సమస్యల పరిష్కారానికి కృషిచేస్తా



**ప్రజాపక్షం/సిద్దిపేట :** తెలంగాణ ప్రైవేటు స్కూల్స్ అసోసియేషన్ (టిపిఎస్ఎ) సిద్దిపేట జిల్లా నూతన కార్యవర్గాన్ని ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. జిల్లా అధ్యక్షుడిగా భగవాన్‌రెడ్డి, ప్రధానకార్యదర్శిగా రజనీకాంత్‌రెడ్డి, కోశాధికారిగా జి.సంపత్, ఉపాధ్యక్షులుగా సంతోష్‌కుమార్‌హి సంయుక్త కార్యదర్శిగా రమేశ్‌లు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ముఖ్య సలహాదారులుగా వెంకటేశ్‌కిరణ్, ఉదయాకర్, మాళవిక, లావణ్యరెడ్డి, లీగల్ అడ్వైజరీగా సిహెచ్ సంతోష్‌కుమార్‌లను ఎన్నుకున్నారు. ఈసందర్ధంగా నూతన అధ్యక్షుడు భగవాన్‌రెడ్డి మాట్లాడుతూ సిద్దిపేట ప్రైవేటు స్కూల్స్ సమస్యల పరిష్కారానికి తనవంతూ కృషిచేస్తామన్నారు.
ప్రైవేట్ స్కూల్స్ ఉపాధ్యాయుల సమస్యలను ప్రాధాన్యత క్రమంగా పరిష్కరిస్తామన్నారు. త్వరలోనే నూతన కార్యవర్గం ప్రమాణ స్వీకారం నిర్వహిస్తామన్నారు. టిపిఎస్‌ఎ అసోసియేషన్ గౌరవ అధ్యక్షులుగా మాజీ మంత్రి హరీష్‌రావు కొనసాగుతారన్నారు. ఎన్నికల ముందు ఎమ్మెల్యే హరీష్‌రావును కలసి సలహాలు, సూచనలు తీసుకోవటం జరిగిందన్నారు. తనపై నమ్మకంతో ఏకగ్రీవంగా ఎన్నుకున్నందుకు టిపిఎస్ఎ సభ్యులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

*** నూతన కార్యవర్గాన్ని అభినందించిన ఎమ్మెల్యే హరీష్‌రావు**

విద్యార్థులు సామాజిక బాధ్యత వైపు చైతన్యం తేవాలని మాజీ మంత్రి హరీష్‌రావు సూచించారు. విద్యార్థులను మత్తు, డ్రగ్స్, ఆన్‌లైన్ గేమ్స్ వైపు దృష్టి మళ్లకుండ అవగాహన కల్పించాలన్నారు. విద్యార్థులను సరైన మార్గంలో తీర్చిదిద్దేందుకు ఉపాధ్యాయులు కృషిచేయాలని సూచించారు. ఉపాధ్యాయులు సమాజ మార్గదర్శకులు అన్నారు. ఆనంతరం నూతన కార్యవర్గం మాజీ మంత్రి హరీష్‌రావు సన్మానించారు.

# ఖరీఫ్ వడ్ల కొనుగోలు యాక్షన్ ప్లాన్ సిద్ధం చేయాలి

### 2024-25 సీజన్ ఖరీఫ్ సిఎంఆర్ డెలివరీలు త్వరగా పూర్తిచేయాలి

### అదనపు కలెక్టర్ మాధురి



**ప్రజాపక్షం/సంగారెడ్డి :** జిల్లాలో ఖరీఫ్ వడ్ల కొనుగోలు సాఫీగా జరగడం కోసం సమగ్ర యాక్షన్ ప్లాన్ సిద్ధం చేయాలని జిల్లా అదనపు(రెవెన్యూ) కలెక్టర్ మాధురి అధికారులను ఆదేశించారు. శనివారం అదనపు కలెక్టర్ తన చాంబర్‌లో పౌరసరఫరాల శాఖ పిడీ డిఆర్‌డిఓ సహకార శాఖ జిల్లా మార్కెటింగ్ శాఖ రెవెన్యూ వ్యవసాయశాఖ రైస్ మిలర్స్ అసోసియేషన్ అధ్యక్షులు కార్యదర్శి పలు విబాగాల అధికారులు రైస్ మిల్లర్స్ అసోసియేషన్‌లతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ రైతులకు ఇబ్బందులు లేకుండా కొనుగోలు కేంద్రాలను సమీప గ్రామాలకు దగ్గరగా ఏర్పాటు చేయాలని కలెక్టర్ సూచించారు. జిల్లా సహకార పిడీ డిఆర్‌డిఓలను కొనుగోలు కేంద్రాల జాబితా వెంటనే సిద్ధం చేయాలని ఆదేశించారు. రైతులు తమ వడ్లను సులభంగా అమ్ముకునేలా సదుపాయాలు కల్పించాలని తూకం, యంత్రాలు ,గోడౌన్లు, తాత్కాలిక నిల్వ సదుపాయాలు వంటి మౌళిక వసతులు కూడా సిద్ధంగా ఉంచాలని కలెక్టర్ పేర్కొన్నారు. రైతులకు ఇబ్బందులు లేకుండా కొనుగోల కేంద్రాలను సమీఫ గ్రామాలకు దగ్గరగా ఏర్పాటు చేయాలని అదనపు కలెక్టర్ సూచించారు. జిల్లాలో వ్యవసాయ శాఖ అధికారులు ప్రతి మండలంలోని పంట సాగు పరిస్థితులు పంటల వృద్ధి, ధశలు అంచనా దిగుబడులపై స్పష్టమైన నివేదికను తయారు చేయాలని సూచించారు. రైతుల వాస్తవ పరిస్థితులను పరిగణనలోకి తీసుకుని వాస్తవిక అంచనాలు మాత్రమే ఇవ్వాలని అదికారులు ఆదేశించారు. సివిల్ సప్లైస్ డిప్యూటీ తహసీల్దార్లు ప్రతి రైస్ మిల్లును క్రమం తప్పకుండా సందర్శించాలని స్పష్టం చేశారు. కస్టమ్ మిల్లింగ్ రైస్ ను గడువు లోగా పూర్తి చేయక పోతే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ సంవత్సరం 2025 సప్టెంబర్ 12వ తేది లోపు కస్టమ్ మిల్లింగ్ రైస్ మొత్తం పూర్తి చేయాలని స్పష్టమైన ఆదేశాలు ఇచ్చారు. ఇంకా మిగిలిన సిఎంఆర్ డెలివరీ వెంటనే పూర్తి చేయాలని మిల్లర్లను ఆదేశించారు. రైస్ మిల్లర్లు ప్రభుత్వ నిబంధనలను పాటించాల్సిందేనని ఆలస్యం చేయరాదని ఆదేశించారు. ఈ సమావేశంలో పౌరసరఫరాల శాఖ జిల్లా మేనేజర్ అంబదాస్ రాజేశ్వర్, పౌరసరపరాల శాఖ అధికారిణి బాల సరోజ, పిడిడిఆర్‌డిఓ జ్యోతి, జిల్లా వ్యవసాయశాఖ నుండి శ్రీదేవి, జిల్లా మార్కెటింగ్ అదికారి డిప్యూటీ తహసీల్దార్లు రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అద్యక్షులు కార్యదర్శి సంబందిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## బాధిత కుటుంబానికి ఎల్‌ఒసి అందజేత

### స్థానిక ఎమ్మెల్యే చింతాప్రభాకర్

**ప్రజాపక్షం/సదాశివపేట :** సదాశివపేట మండలం వెల్టూర్ గ్రామానికి చెందిన అల్మాన్ సరిహకు మెరుగైన వైద్యం రూ.2.00,000 రెండు లక్షల విలువ గల ఎల్.ఓ.సిని సంగారెడ్డి శాసన సభ్యుడు చింతాప్రభాకర్ మంజూరు చేయించి ఆదివారం సదాశివపేటలో వారు కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే చింతాప్రభాకర్ మాట్లాడుతూ నియోజకవర్గ ప్రజలకు అండాగా ఉంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సదాశివపేట మండల పార్టీ అద్యక్షులు అంజనేయులు పిఎసిఎస్ చైర్మన్ రత్నాకర్ రెడ్డి, శ్రీహరి, రామప్ప తదితరులు ఉన్నారు.



## అంతర్ జిల్లా దొంగ అరెస్టు సొత్తు స్వాధీనం

**ప్రజాపక్షం/జగదేవ్‌పూర్ :** మండలంలో పలు దొంగతనాలకు పాల్పడిన అంతర్ జిల్లా దొంగను పోలీసులు అరెస్టు చేసి చోరి సొత్తును స్వాధీనం చేసుకున్నారు. ఆదివారం ఈ సంఘటనకు సంబందించి ఎస్ఐ కృష్ణారెడ్డి తెలిపిన వివరాల ప్రకారం ఛతీస్‌గఢ్‌కు చెందిన రాహుల్ అనే వ్యక్తి మండలంలోని పీర్లపల్లిలో ఇటీవల తాళం వేసిన ఇంట్లో చోరికి పాల్పడినట్లు తెలిపారు. సిసి కెమెరాల ఆధారంగా నిందితున్ని గుర్తించి ఆదుపులోకి తీసుకోని విచారించగా మహబూబ్‌నగర్ జిల్లాలో రెండు దొంగతనాలు చేసినట్లుగా ఒప్పుకున్నట్లు తెలిపారు. అలాగే తళాం వేసిన ఇళ్లలో చోరికి చేస్తూ వంటసామాన్లు, ఇతర వస్తువులు, బైకులను చోరి చేస్తున్నట్లుగా తెలిపారు. నిందుతుని నుండి ఒక బైక్, సెల్‌పోను,ఇత్తడి, అల్యూమినియం సామాన్లు స్వాధీనం చేసుకోని జ్యూడిషియల్ రిమాండ్ నిమిత్తం గజ్వేల్ కోర్టులో హాజరు పరిచినట్లు తెలిపారు.

## 25 నుండి 27వరకు జోగిపేట, అన్నాసాగర్ ఉర్స్ ఉత్సవాలు ప్రారంభం

**ప్రజాపక్షం/సంగారెడ్డి :** జిల్లాలోని అందోల్ మండలం పరిధిలోని జోగిపేట అన్నాసాగర్ గ్రామాల మద్య గల దర్గాలో ఉర్స్ హజ్రత్ షోఫిషవా మహమ్మద్ హుస్సేన్ శుత్తారి ఆల్ ఖాద్రి ఉర్సు అబిద్ అలీ పాహు 75వ ఉర్సోపరీస్ ,అలాగే 22వ హాజరత్ సోఫీ పాష్ మహమ్మద్ గులాం రసూల్ సాబేర్ హుస్సేన్ అల్లి షహు శుత్తారి ఉల్ ఖాద్రి 22వ ఉర్సుషరీఫ్, వేడుకలు ఈనెల 25 నుండి 27 వరకు నిర్వహిస్తున్నట్లు అన్నా సాగార్, దర్గా ఉర్స్ కమిటీ సభ్యులు తెలిపారు.

## బహుముఖ ప్రజ్ఞశాలి 'సురవరం'

### సిపిఐ అగ్రనేత సురవరం సుధాకర్‌రెడ్డికి అక్కన్నపేట సిపిఐ నివాళి

**ప్రజాపక్షం/అక్కన్నపేట :** సిపిఐ అగ్రనేత, మాజీ ఎంపి సురవరం సుధాకర్‌రెడ్డి అకాల మరణం దేశ రాజకీయాలకు తీరని లోటని సిపిఐ అక్కన్నపేట కార్యదర్శి కొమ్ముల భాస్కర్ అన్నారు. వృద్ధాప్యం, అనారోగ్యంతో కన్నుమూసిన సురవర సుధాకర్‌రెడ్డి చిత్రపటానికి మండలంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద పార్టీ శ్రేణులు,అభిమానులు నివాళులర్పించారు. 'కామ్రేడ్ సురవరం సుధాకర్‌రెడ్డి అమర్ రహే' అంటూ నినాదాలు చేశారు. సిపిఐలో కీలకమైన వ్యక్తిని కోల్పోవడం బాధాకరమన్నారు. తెలంగాణ ఏర్పాటులో సిపిఐ మద్దతులో ఆయన పాత్ర మరువలేనిదన్నారు. సామాన్యుడి నుంచి అసాధారణ నేతగా ఎదిగిన నేతగా ప్రఖ్యాత చెందిన నాయకుడిగా గుర్తింపు పొందారన్నారు. కార్యక్రమంలో పార్టీ శ్రేణులు ,అభిమానులు పాల్గొన్నారు.

# సురవరం సుధాకర్ రెడ్డికి సిపిఐ నాయకుల ఘన నివాళి





**ప్రజాపక్షం/హనుమకొండ :** సిపిఐ జాతీయ మాజీ ప్రధాన కార్యదర్శి, మాజీ పార్లమెంటు సభ్యులు సురవరం సుధాకర్ రెడ్డికి జిల్లాకు చెందిన సీపీఐ నాయకులు ఘన నివాళులు అర్పించారు. ఆదివారం హైదరాబాద్ లోని సీపీఐ రాష్ట్ర కార్యాలయం మగ్దూం భవన్ లో సురవరం సుధాకర్ రెడ్డి భౌతిక కాయాన్ని సీపీఐ నాయకులు సందర్శించి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కళ్లపల్లి శ్రీనివాసరావు మాట్లాడుతూ సురవరం మృతి సిపిఐ పార్టీకి, ప్రజలకు తీరని లోటు అని, వామపక్ష అగ్ర నాయకులుగా జాతీయ,రాష్ట్ర రాజకీయాలలో కీలకపాత్ర పోషించారని అన్నారు. సురవరం చూపిన బాటలో ఆయన ఆశయాలను నెరవేర్చేందుకు ముందుకు సాగుతామని అన్నారు. నివాళులు అర్పించిన వారిలో తక్కళ్లపల్లి శ్రీనివాసరావుతో పాటుసిపిఐరాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు నేదునూరి జ్యోతి, హనుమకొండ జిల్లా కార్యదర్శి కర్రె బిక్షపతి, వరంగల్ జిల్లా కార్యదర్శి ఎస్ కే బాష్ మియా, రాష్ట్ర సమితి సభ్యులు ఆదరి శ్రీనివాస్,సిరబోయిన కరుణాకర్,పంజాల రమేష్,మండ సదాలక్ష్మి, నాయకులు దండు లక్ష్మణ్,గన్నారపు రమేష్, కొట్టెపాక రవి, మంచాల రమాదేవి తదితరులు ఉన్నారు.

**రఘునాథపల్లి:** సిపిఐ పార్టీ జాతీయ మాజీ ప్రధాన కార్యదర్శి నల్గొండ మాజీ ఎంపీ సురవరం సుధాకర్ రెడ్డి అనారోగ్యంతో మృతిచెందడం సిపిఐపార్టీ జిల్లా కార్యవర్గ సభ్యుడు, సిపిఐ మండల కార్యదర్శి కావటి యాదగిరి అన్నారు. ఆదివారం మండలంలోని కంచనపల్లి గ్రామంలో సీపీఐ పార్టీ మండల సహాయ కార్యదర్శి కందుకూరి మల్లేశం అధ్యక్షతన కామ్రేడ్ సురవరం సుధాకర్‌రెడ్డి రెడ్డి మృతి పట్ల ఏర్పాటుచేసిన సంతాప సభలో వారు హాజరై సుధాకర్‌రెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో పార్టీ సభ్యులు సోమన్న, అబ్బయ్య, అశోక్, దానియేలు, వెంకటయ్య, దయాకర్, సుధాకర్, ప్రవీణ్, ఏలియా, శోభన్‌బాబు, లత పాల్గొన్నారు.

**గజ్వేల్:**కామ్రేడ్ సురవరం సుధాకర్ రెడ్డి మృతి పేద ప్రజల అభ్యున్నతికి, సిపిఐ పార్టీకి, తెలంగాణ రాష్ట్రానికి తీరనిలోటని గజ్వేల్ సిపిఐ నిజయోక వర్గ ఇంచార్జ్ శివ లింగంకృష్ణ అన్నారు. గజ్వేల్ పట్టణ కార్యదర్శి స్వర్గం రాజేశం, సహాయ కార్యదర్శి కానుగుల రమణాకర్ తో కలిసి అంబేద్కర్ చౌరస్తా వద్ద కామ్రేడ్ సురవరం సుధాకర్ రెడ్డి చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, కామ్రేడ్ సురవరం సుధాకర్ రెడ్డి విద్యార్థి నాయకునిగా ఎదిగి ఉమ్మడి రాష్ట్ర ఏఐఎస్ఎఫ్ విద్యార్థి సంఘం కార్యదర్శిగా, జాతీయ ప్రధాన కార్యదర్శిగా సేవలు అందించినట్లు గుర్తుచేశారు. నల్గొండ నుంచి పార్లమెంటు సభ్యునిగా ఎన్నికై అభివృద్ధికి బాటలు వేసినట్లు చెప్పారు. అంతే కాకుండా కార్మికులు, కర్షకుల తరపున పోరాటాలు చేయగా, ఆ ఫలాలు కార్మికులు, కర్షకులు, యువత, పేద ప్రజలకు అందుతున్నట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు నాయకులు బోండ్ల సాయి, దాసరి సత్తయ్య, మెతుకు కనకయ్య, బోండ్ల రాజు, జెరిపోతుల గణేష్, మెతుకు కిష్టయ్య, పిట్ల కనకయ్య, మాదగారి స్వామి, బోండా ఉప్పల్, సింగారం బిక్షపతి, శీను పాల్గొన్నారు.

**బెజ్జంకి:**భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) జాతీయ మాజీ ప్రధాన కార్యదర్శి కా.సురవరం సుధాకర్ రెడ్డి మరణం సిపిఐ పార్టీకి,దేశ ప్రజలకు తీరని లోటని సిపిఐ సిద్దిపేట జిల్లా కార్యవర్గ సభ్యులు పోతిరెడ్డి వెంకట్ రెడ్డి,పార్టీ మండల కార్యదర్శి బోనగిరి రూపేష్‌లు అన్నారు.ఈయన శుక్రవారం రాత్రి హైదరాబాద్‌లోని ఓ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ తుది శ్వాస విడిచారు.ఆదివారం మండల కేంద్రంలోని స్థానిక అంబేద్కర్ విగ్రహం వద్ద సిపిఐ మండల సమితి ఆధ్వర్యంలో ఆయన చిత్ర పటానికి పూలమాలు వేసి ఘనంగా నివాలుర్పించారు.అనంతరం ఈ సంధర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థి దశ నుండే విద్యారంగ సమస్యల పరిష్కారం కోసం తన వంతుగా విద్యార్థి నాయకుడిగా కృషి చేశాడని అన్నారు.అంతే కాకుండా కార్మికుల,పీడిత ప్రజల కోసం అనేక ఉద్యమాలు ఉధృతం చేసి తన జీవితాన్ని త్యాగం చేసిన ఘనత సురవరం సుధాకర్ రెడ్డిదని అన్నారు.అలాంటి నాయకుడిని కోల్పోవడం పార్టీకి తీరని లోటని ఆయన ఆశయాలను పునికి పుచ్చుకోని ప్రజా సమస్యల పరిష్కరమే లక్ష్యంగా సిపిఐ ఉద్యమాలను కొనసాగిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు సంగెం మధు సిపిఐ మండల సహయ కార్యదర్శి పందుగ పర్శురాములు,ఏఐవైఎఫ్ మండల కార్యదర్శి గ్రామ శాఖ కార్యదర్శి దొంతవేణి మహేష్,బాలమల్లు,బాబు,మల్లారెడ్డి,రాములు,ఆలీ,మహేష్,చరణ్,ప్రభాకర్,రమేష్,తిరుపతి,పోచయ్య,చంద్రయ్య,తదితరులు పాల్గొన్నారు.

**అక్కన్నపేట:**సీపీఐ అగ్రనేత,మాజీ ఎంపి సురవరం సుధాకర్‌రెడ్డి అకాల మరణం దేశ రాజకీయాలకు తీరని లోటని సీపీఐ అక్కన్నపేట కార్యదర్శి కొమ్ముల భాస్కర్ అన్నారు. వృద్దాప్య అనారోగ్యంతో కన్నుమూసిన సురవర సుధాకర్ రెడ్డి చిత్రపటానికి మండలంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద పార్టీ శ్రేణులు,అభిమానులు నివాళులర్పించారు. 'కామ్రేడ్ సురవరం సుధాకర్‌రెడ్డి అమర్ రహే' అంటూ నినాదాలు చేశారు.సీపీఐ పార్టీలో కీలకమైన వ్యక్తిని కోల్పోవడం బాధాకరమన్నారు.తెలంగాణ ఏర్పాటులో సీపీఐ మద్దతులో ఆయన పాత్ర మరువలేనిదన్నారు.సామాన్యుడి నుంచి అసాధారణ నేతగా ఎదిగిన నేతగా ప్రఖ్యాత చెందిన నాయకుడిగా గుర్తింపు పొందారన్నారు.ఈ కార్యక్రమంలో పార్టీ శ్రేణులు ,అభిమానులు పాల్గొన్నారు.

## విశ్వబంధుత్వ దినోత్సవ శుభ సందర్భంగా మెగా రక్తదాన శిబిరం

### స్థానిక ఎమ్మెల్యే చింతాప్రబాకర్




**ప్రజాపక్షం/సంగారెడ్డి :**బ్రహ్మ కుమారి సంస్థ మెగా రక్తదాన శిభిరం ఆదివారం రోజు సంగారెడ్డిలోని బ్రహ్మకుమారి సంస్థ ఆద్వర్యంలో దాది ప్రకాష్ మణి 18వ స్మృతి దివస్ సందర్భంగా భారతదేశ ,నేపాల్ దేశాలలో అన్ని బ్రహ్మకుమారి సంస్థలలో రక్తదాన శిభిరాలు నిర్వహించడం జరిగింది. అన్ని దానాల కన్న రక్తదానం మహాదానమని సంగారెడ్డి ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ అన్నారు ఆరోగ్యంగా ఉన్న వారు ప్రతి మూడు నెలలకు ఒకసారి రక్తదానం చేయడానికి ముందుకు రావాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మంజీరా రోటరీ క్లబ్ సంగారెడ్డి సభ్యులు ,లయిన్స్ క్లబ్‌సభ్యులు , రెడ్డి క్లాస్ సొసైటీ సభ్యులు ఆదర్శ జమాక్స్ కాలనీ సభ్యులు, బ్రహ్మకుమారి సంస్థ చుట్టుపక్కల కాలనీ సభ్యులందరూ ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా సభ్యులు పాల్గొని రక్తదానం శిబిరాన్ని విజయవంతం చేశారు. 52 మంది రక్తదానము చేశారు. రోటరీ సభ్యుడు దినేష్ 80 సార్లు, విశ్రాంతి మండల విద్యాధికారి డి .అంజయ్య, 46 సార్లు రక్తదానం చేసి అందరికి ఆదర్శంగా నిలుస్తున్నారని ఎమ్మెల్యే చింత ప్రభాకర్ అభినందించారు ఆదివారం రక్తదానం చేసిన 52 మందిని చింతాప్రభాకర్‌తో పాటు , పలు స్వచ్ఛంద సేవా సంస్థలు అభినందించారు. రక్తదానం చేసిన వారికి సర్టిపికేట్లు, జ్ఞాపికలు అందించడం జరిగింది. బ్రహ్మకుమారి సంస్థ ప్రపంచ వ్యాప్తంగా శాంతి కోసం, భారతదేశము యొక్క సాంస్కృతిని కాపాడి కాపాడడానికి ,కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు, యొక్క పలు సేవా కార్యక్రమంలో పాల్గొని సేవలందిస్తున్నారు. బహ్మకుమారి సంస్థ సమాజ సేవ విభాగము యొక్క ఆద్వర్యంలో దేశ వ్యాప్తంగీ మేగా రక్తదాన శిబిరాలు జరుగుతుంది. ఈ కార్యక్రమం చేపడుతున్నందుకు పలు సంస్థలు ,సమాజం, అందరూ అభినందిస్తున్నారు. ఈ కార్యక్రమంలో రోటరీ క్లబ్ కార్యదర్శి సిహెచ్ అంజయ్య, ఆదర్శ జిమెక్స్ కాలనీ అద్యక్షులు బి. యేసయ్య, రోటరీ సభ్యుడు లింగాగౌడ్, రెడ్ క్లాస్ సొసైటీ సభ్యురాలు రొయ్యల జ్యోతి తెలంగాణ యువజన సంఘాల రాష్ట్ర అద్యక్షులు కూన వేణు ,సంగారెడ్డి యోగ సమితి అద్యక్షులు దినేష్, డాక్టర్ శంకర్, బి.కె విజయలక్ష్మి, బికే అన్నపూర్ణ, బికే రాదిక జగదీష్, బికే రాజవర్ధన్ ,బికె సంతోష్ , విశ్రాంతి మండలవిద్యాధికారి డి. అంజయ్య పాల్గొన్నారు.

## హైకోర్టు తీర్పును వెంటనే అమలు చేయాలి



**ప్రజాపక్షం/నిజామాబాద్ :** హైకోర్టు తీర్పును వెంటనే అమలు చేయాలని కేంద్ర ప్రభుత్వ మెమో 57 ఆధారంగా పాత పెన్షన్ విధానాన్ని వర్తింపజేయాలని డీఎస్సీ 2003 పాత పెన్షన్ పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు మాడవేడి వినోద్‌కుమార్ అన్నారు. ఆదివారం కేర్ డిగ్రీ కళాశాలలో డిఎస్సీ 2003 పాత పెన్షన్ పోరాట సమితి జిల్లా కమిటీ సమావేశాన్ని నిర్వహించి మాట్లాడారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో సిపిఎస్ అమలు తేది 2004 సెప్టెంబర్ 1కి ముందు నియామక నోటిఫికేషన్లు వ్రాతపరీక్ష, ఫలితాలు విడుదలై సిపిఎస్ అమలు 2004 సెప్టెంబర్ తర్వాత ప్రభుత్వ ఆలస్యం కారణంగా నియామకం జరిగి సిపిఎస్ విధానంలో కొనసాగుతున్న ఉద్యోగ ఉపాధ్యాయులకు పాత పెన్షన్ వర్తింపజేయాలని మెమో 57 ఇచ్చామన్నారు. 2003 ఉద్యోగ ఉపాధ్యాయులకు పాత పెన్షన్ విధానాన్ని వర్తింపజేయాలని, డీఎస్సీ 2003 పాత పెన్షన్ పోఆరట సమితి రాష్ట్ర అధ్యక్షులు మాడవేడి వినోద్‌కుమార్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సమావేశంలో 70 మంది డీఎస్సీ 2003 ఉపాధ్యాయులు పాల్గొన్నారు. కార్యక్రమంలో 2003 డీఎస్సీ పాత పెన్షన్ పోరాట సమితి నాయకులు విజయ్‌కుమార్, వెంకట రాజరెడ్డి, సురేందర్, రామకృష్ణ, పరమేశ్వర్, స్వప్న, మాధవి, రాగసుధ, సుజాత పాల్గొన్నారు.

## విద్యుదాఘాతంతో గేదె మృతి

**ప్రజాపక్షం/బచ్చన్నపేట:** మండల కేంద్రంలో పాడిగేదె ప్రమాదవశాత్తు విద్యుద్ఘాతానికి గురై మృతి చెందిన సంఘటన ఆదివారం చోటు చేసుకుంది. బాధిత రైతు పాతూరి రాజిరెడ్డి తెలిపిన వివరాల ప్రకారం రూ.1.20లక్షల విలువ గల పాడిగేదె గడ్డి మేస్తుండగా ప్రమాదవశాత్తు కరెంటు తీగలు తాకి అక్కడికక్కడే మృతిచెందిందని తీవ్ర ఆవేధన వ్యక్తం చేశాడు. ప్రభుత్వం స్పందించి తనకు ఆర్థిక సహాయం అందించి ఆదుకోవాలని రైతులు కోరుతున్నారు.

## మూడో రోజు అర్చకుల నిరసన



**ప్రజాపక్షం/బచ్చన్నపేట:** మండలంలోని కొడవటూరులో అర్చకుల నిరసన కార్యక్రమాలు ఆదివారం నాటికి మూడో రోజుకు చేరుకున్నాయి. నల్ల బ్యాడ్జీలు ధరించి అర్చకులు సంగమేశ్వర్ ఆలయం ఎదుట నిరసన వ్యక్తం చేశారు. తమ కుటుంబంలో సైతం ఆలయంలో ఉద్యోగ అవకాశాలు కల్పించాలని వారు కోరుతున్నారు. తమ సమస్యలు పరిష్కారం అయ్యే వరకు నిరసన కార్యక్రమాలు చేపడతామన్నారు. ప్రభుత్వం స్పందించి పూర్తి స్థాయిలో విచారణ జరిపి తమ కుటుంబానికి న్యాయం చేయాలన్నారు.అర్చకులు పాల్గొన్నారు.

## చిన్నారిని ఆశీర్వదించిన మాజీ మంత్రి

**ప్రజాపక్షం/దేవరుప్పుల:** మండలంలోని కడవెండి గ్రామానికి గ్రామ యూత్ నాయకులు బస్వ అజయ్ కుమారుని పుట్టినరోజు వేడుకకు మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు హాజరై చిన్నారిని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షుడు తాటిపల్లి మహేష్‌తో పాటు గ్రామ పార్టి నాయకులు పాల్గొన్నారు.